ANN తెలుగు

Follow: @ANNTELUGU

24-12-2024

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 23 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఎవరు గొప్ప? ముఖ్యమంత్రా! నటుడా!

తెలుగు సినీపరిశ్రమ,హీరోయిన్లు,రాజకీయాలు,మాదకద్రవ్యాలు,నేరాలు తెలంగాణలో కలగాపులగంగా మారాయి. ఇవన్నీ ఒకదానికొకటి పెనవేసుకుపోవడం 2014 నుంచే కనిపిస్తున్న పరిణామం.ఆయా రంగాలన్నీ దేనికవే వేర్వేరు 'క్యారెక్టర్' కలిగినవి. కానీ ప్రతిపక్షం బిఆర్ఎస్ చూపుతున్న అత్యుత్సాహంతో తెలంగాణ సమాజం నివ్వెరపోతున్నది. సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటన రేవతి అనే మహిళ దుర్మరణం వెనుక నటుడు అల్లు అర్జున్ తప్పిదం ఉన్నట్టు తేలిపోయింది.అయితే అల్లు అర్జున్ 'అత్యుత్సాహానికి' బిఆర్ఎస్ ఎందుకు హారతులు పడుతున్నదో తెలియదు.

సీనియర్ జర్నలిస్ట్ ఎస్కె జకీర్ విశ్లేషణ 4లో

టాప్ న్యూస్

## జనవరి 20న దావోస్‌కు సీఎం రేవంత్

- ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరు
- ఈ పర్యటన నిమిత్తం ఐటీ శాఖ బడ్జెట్ మంజూరు



02

## షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు బంగ్లాదేశ్ లేఖ
- దౌత్యపరంగా భారత్‌ను అభ్యర్థించినట్లు తెలిపిన బంగ్లాదేశ్



02

## తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

- దర్శక, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలి
- పోలీసులను కించపరిచేలా పుష్ప-2 సీన్లు



02

ఈ నెల 30న తెలంగాణ

## కేబినెట్ భేటీ

రైతు భరోసా, నగదు బదిలీ, గుట్టపాలకవర్గంపై చర్చ

**హైదరాబాద్, మహా:** తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఈ నెల 30న రాష్ట్ర సచివాలయంలో జరగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో రైతు భరోసా, రేషన్‌కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. వచ్చే నెల 14వ తేదీ నుంచి అమలుచేస్తామన్ని రైతు భరోసా పథకంపై కూడా చర్చించనున్నారు.



## బుక్ ఫెయిర్ సూపర్ హిట్

- పుస్తకాలకు తగ్గని క్రేజ్..
- తెలంగాణలోని జిల్లాల నుండి కూడా భారీగా సందర్శకులు

05

# మళ్ళీ రా.. పుష్ప

## పుష్ప-2 షురూ

### చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో నేడు విచారణ

లీగల్ టీంతో అల్లు అర్జున్ సంప్రదింపులు

అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేటీఆర్ టీం పనేనంటూ కాంగ్రెస్ విమర్శలు





**హైదరాబాద్, మహా:** పుష్ప 2 స్టార్ట్ అయిందా? పోలీసులు విచారణకు రమ్మంటూ అల్లుఅర్జున్‌కు నోటీసులివ్వడంతో వదలను పుష్పా అన్నట్లు సాగుతోంది వ్యవహారం. ఓవైపు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడడంతో పాటు నేరుగా గాంధీభవన్ కు వెళ్ళగా, మరోవైపు పుష్ప నిర్మాతలు కిమ్స్ కు వెళ్ళి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో రూ.50లక్షల చెక్ ను అందజేశారు. ఇలా ఓ వైపు జరుగుతున్న క్రమంలోనే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు మరోసారి చిక్కడపల్లి పోలీసు సోమవారం సాయంత్రం నోటీసులు ఇచ్చి షాకిచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు విచారణ కోసం రావాలని నోటీసులో పోలీసులు తెలిపారు. అయితే బన్నీ మాత్రం తన లీగల్ టీంతో మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. సంధ్యా థియేటర్ ఘటన కేసులో అల్లు అర్జున్‌కు నోటీసులు జారీ చేశారు. సంధ్యా థియేటర్‌లో జరిగిన తొక్కి సలాటలో ఒకరి మృతిచెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

మిగతా 2లో

### అల్లు అర్జున్ మామ మిత్రుడే - పీసీసీ చీఫ్

“ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తన మిత్రుడేనని, తనతో ఫోన్ లో మాట్లాడాడని, అల్లు అర్జున్ పై ప్రభుత్వానికి కోపం ఏమీలేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్రపరిశ్రమకు ఎంతో చేసిందని, అల్లు అర్జున్ అంశం కూడా సామరస్యంగా పరిష్కారమవుతుందని, బాధితుడి పక్షాన బలహీనుల పక్షానే ఈ ప్రభుత్వం ఉంటుందన్నారు.




ఏడాదిన్నరలో

# 10 లక్షల జాబ్స్

### ఇదొక భారీ రికార్డ్.. ప్రధాని మోడీ ప్రకటన

రోజ్ గార్ మేళా ద్వారా 71వేల మంది ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ లెటర్లు



**ఢిల్లీ, మహా :** గత ఏడాదిన్నర కాలంలో తమ ప్రభుత్వం యువతకు దాదాపు 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని, ఇది ఒక భారీ రికార్డు అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వ హయాంలో ఇలా 'మిషన్ మోడ్'లో ఉద్యోగ కల్పన జరగలేదని విమర్శించారు. దేశంలోని యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా ఉపయోగించుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని తెలిపారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం ద్వారానే సాధ్యమని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. రోజ్‌గార్ మేళాలో భాగంగా కొత్తగా నియమైతులైన 71వేల మంది ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అందించారు. వారికి శుభాకాంక్షలు చెబుతూ యువతను ఉద్దేశించి మాట్లాడారు. "రోజ్‌గార్ మేళా ద్వారా మేం నిరంతరం కృషి చేస్తున్నాం. నేడు 71,000 మందికి పైగా యువత కొత్త ఉద్యోగులుగా నియమితులయ్యారు. గత 1.5 సంవత్సరాల్లో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను అందించింది.

మిగతా 2లో

హైకోర్టులో

## మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ పిటిషన్‌కు నో చెప్పిన హైకోర్టు
- విలేకరిపై దాడి కేసులో నిందితుడిగా ఉన్న మోహన్‌బాబు



02

| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 77,450 |
| 22 క్యారెట్ | 71,000 |
| సిల్వర్ (కేజీ) | 91,400 |

| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 78,540.17 |
| నిఫ్టీ ↗ | 23,753.45 |

ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.75 | 172.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.75 | 172.5 |
| రిటైల్ గుడ్డు ధర | 6.1 | 182.85 |

హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావు

## క్వాష్ పిటిషన్స్

కాళేశ్వరంలో ప్రజాధనం భారీగా వృథా అయిందంటూ పిటిషన్

దీనిపై కేసీఆర్, హరీష్ సహా ఆరుగురికి నోటీసులు

నోటీసులు కొట్టివేయాలని కోర్టుకెక్కిన నేతలు

నేడు విచారించనున్న న్యాయస్థానం



**హైదరాబాద్, మహా:** మేడిగడ్డ బ్యారేజీ ఇష్యూపై బీఆర్ఎస్ నేత కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందనే అంశంపై భూపాలపల్లిలో కేసు నమోదైన విషయం తెలిసిందే. కాగా దీనిపై విచారణ జరపాలని భూపాలపల్లి కోర్టులో ఓ ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది.

మిగతా 2లో



## సీఎంను కలవనున్న తెలుగు సినీ ప్రముఖులు

టికెట్ల ధర, బెనిఫిట్ షోలపై చర్చించే అవకాశం

దిల్ రాజు ఆధ్వర్యంలో కలవనున్న టీమ్

02

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల ఘాతుకం

ఇన్ ఫార్మర్ల నెపంతో ముగ్గురు గ్రామస్తుల హత్య



వివరాలు 2లో

## స్మగ్లర్ హీరోకు అవార్డులా?

బన్నీపై మరోసారి సీతక్క ఫైర్

**హైదరాబాద్, మహా :** అల్లు అర్జున్, పుష్ప2 సినిమా ఇప్పుడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ మృతి, ఆమె కుమారుడు ఆస్పత్రిలో చావు బతుకుల్లో ఉండటం.. అదే కేసులో అల్లు అర్జున్ అరెస్ట్, బెయిల్, జైలు నుంచి విడుదల కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీ గురించి అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. అనంతరం అల్లు అర్జున్ ప్రెస్ మీట్, తర్వాత పోలీసుల వీడియో విడుదలతో.. ఇప్పుడు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరుగుతోంది.

మిగతా 2లో



# హైకోర్టులో మోహన్‌బాబుకు షాక్



**హైదరాబాద్, మహా :** సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టు షాక్ ఇచ్చింది. విలేకరిపై హత్యాయత్నం కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు సోమవారం కొట్టివేసింది. పహాడీషరీఫ్ పీఎస్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ మోహన్‌బాబు పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె. లక్ష్మణ్ మరోసారి విచారణ చేపట్టారు. మోహన్‌బాబు తరఫున సీనియర్ న్యాయవాది ఎల్. రవిచందర్ వాదనలు వినిపించారు. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై : మోహన్‌బాబు ప్రస్తుతం తిరుపతిలో ఉన్నారని, ఆయన విశ్వవిద్యాలయానికి సంబంధించిన పనులతో పాటు సినిమాకు సంబంధించిన కార్యక్రమాలు చూసుకుంటున్నారని ఆయన తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దుబాయ్‌లో ఉన్న తన మనవడిని చూసేందుకు వెళ్లి తిరిగి వచ్చి తిరుపతిలోనే ఉంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన గుండె, నరాల సంబంధిత సమస్యలతో పాటు మతిమరుపు వ్యాధితోనూ బాధపడుతున్నాడని బెయిల్ మంజూరు చేయాలని మోహన్‌బాబు తరఫు న్యాయవాది కోరారు. గాయపడ్డ విలేకరి రంజిత్ ఘటన కంటే ముందు మోహన్‌బాబుకు తెలియదని, తెలియని వ్యక్తిని ఎందుకు హత్య చేయాలనుకుంటారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పోలీసులు ముందు సాధారణ సెక్షన్ కింద కేసు నమోదు చేసి ఆ తర్వాత హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఇది తగదని ఆయన కోర్టుకు తెలిపారు. రంజిత్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే మోహన్‌బాబుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశామని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబును విచారించాల్సి ఉందని, ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ వాదించారు.

విలేకరి రంజిత్ తరఫు న్యాయవాది సైతం ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించారు. మోహన్‌బాబు మైకు తీసుకొని దాడి చేయడం వల్ల రంజిత్ చెవి భాగంలో తీవ్ర గాయాలయ్యాయని ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారన్నారు. ప్రస్తుతం ఆహారం తీసుకోవడంలోనూ రంజిత్ ఇబ్బంది పడుతున్నారని ఇంకా గాయం మానలేదని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టేశారు. ట్రయల్ కోర్టులో విచారణకు హాజరైన సమయంలో బెయిల్ ఇవ్వాలని కింది కోర్టును ఆదేశించాలని మోహన్‌బాబు తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తినీ హైకోర్టు తిరస్కరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేయడంతో పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న మోహన్ బాబుపై చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.



# ఛత్తీస్‌ఘడ్ లో మావోయిస్టుల ఘాతుకం..

## ఇన్ ఫార్మర్ల నెపంతో ముగ్గురు గ్రామస్తుల హత్య

**చర్ల, మహా:** ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు.ఇన్ ఫార్మర్ల నెపంతో ముగ్గురు గ్రామస్తులను హతమార్చారు. కోర్చోలి గ్రామంలో ప్రజాకోర్టు పెట్టి ఇద్దరు గ్రామస్తులను మావోయిస్టులు హతమార్చారు. శనివారం ప్రజాకోర్టు నిర్వహించి ఇద్దరు గ్రామస్తులను హత్య చేయడంతో.. భయంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వలేదు.. కుటుంబ సభ్యులే ఆదివారం మృతులకు అంత్యక్రియలు నిర్వహించారు.కమ్కానార్ గ్రామానికి చెందిన ముకేశ్ హేమ్ అనేలా మరో వ్యక్తి ని కూడా మావోయిస్టులు హతమార్చారు. ఇటీవల వరుసగా ఛత్తీస్ ఘడ్ తో పాటు,తెలంగాణాలో వరుసగా బీజేపీ కార్యకర్తలతో పాటు గ్రామస్తులను మావోయిస్టులు హతమార్చుతున్న ఘటనలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# జనవరి 20న దావోస్‌కు సీఎం రేవంత్

## ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరు

### ఈ పర్యటన నిమిత్తం ఐటీ శాఖ బడ్జెట్ మంజూరు



**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 20 నుంచి 24 వరకు ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉంది. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించే ఉద్దేశంతో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రతినిధులు బృందం దావోస్‌లో పర్యటించబోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ పర్యటన నిమిత్తం ఐటీ శాఖ బడ్జెట్ నుంచి రూ.12.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# షేక్ హసీనాను అప్పగించండి

## భారత్‌కు బంగ్లాదేశ్ లేఖ

### దౌత్యపరంగా భారత్‌ను అభ్యర్థించినట్లు తెలిపిన బంగ్లాదేశ్



**మహా:** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ రాసింది. షేక్ హసీనాను అప్పగించాలని కోరుతూ రాసిన లేఖను బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉన్న భారత దౌత్య కార్యాలయంలో అందించినట్టు బంగ్లాదేశ్ హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ వెల్లడించారు. షేక్ హసీనా హయాంలో ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు భారత్‌కు పంపిన ఆ లేఖలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆరోపించింది. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఢాకాకు పంపించాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు.

# మళ్లీ రా.. పుష్ప




(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే ఈ కేసులో అల్లు అర్జున్‌ని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు నుంచి నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను అల్లు అర్జున్ పొందారు. మధ్యంతర బెయిల్ పొందినా విచారణ చేసే అధికారం పోలీసులకు ఉండగా, మరోవైపు అల్లు అర్జున్ తప్పనిసరిగా హాజరవుతారా? లీగల్ టీం హాజరైతే సరిపోతుందా? అన్నదానిపై పోలీసు అధికారులతో కుటుంబసభ్యులు చర్చలు జరుపుతున్నారు.

### రచ్చ.. రచ్చస్య

అల్లు అర్జున్ ఇంటిపై దాడి బీఆర్ఎస్ పనేనని ఆరోపిస్తూ పలు స్క్రీన్ షాట్లు, ఆడియోలు కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. దీనిపై ఇది కొడంగల్ కాంగ్రెస్ కార్యకర్తల పని అని కొందరు, బీఆర్ఎస్ నేతల పని అని మరికొందరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఒక్క ఐడియా జీవితాన్ని మారుస్తుందో లేదోగానీ.. ఒక్క దుర్ఘటన ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య పెద్ద అగాధాన్నే సృష్టించింది. ఆడియో ఫంక్షన్లు, ప్రీ రిలీజ్ ఈవెంట్లను పండుగలా నిర్వహించే సినీ పరిశ్రమలో కార్చిచ్చులా రాజుకుంటోంది పుష్ప వివాదం. దీనిపై రాజకీయనేతలు ఎవరికి వారు పెట్రోల్ పోస్తుండడంతో రచ్చరచ్చస్య అన్నట్టుగా వివాదం అంతకంతకూ పెరుగుతోంది.

### బెయిల్ రద్దవుతుందా..

అల్లు అర్జున్ కేసులో సాక్షులు, పిటిషనర్‌ను ప్రభావితం చేయగల వ్యక్తి అని, సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తి కావడంతో కేసు విచారణ పూర్తయ్యేవరకు బెయిల్ ఇవ్వొద్దని, మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మధ్యంతర బెయిల్‌పై ఉన్నప్పుడు కేసు గురించి మీడియా ముందు మాట్లాడకూడదనే షరతులు ఉన్నప్పటికీ.. కోర్టు షరతులను అల్లు అర్జున్ ఉల్లంఘించారనే వాదనను ప్రభుత్వం తరపున న్యాయవాదులు వినిపించే అవకాశం లేకపోలేదు. దీంతో అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్ రద్దవుతుందా.. లేదంటే కోర్టు బెయిల్‌ను పొగిడిస్తుందా అనేది వేచి చూడాలి.

# సీఎంను కలవనున్న తెలుగు సినీ ప్రముఖులు

## టికెట్ల ధర, బెనిఫిట్ షోలపై చర్చించే అవకాశం

### దిల్ రాజు ఆధ్వర్యంలో కలవనున్న టీమ్



**హైదరాబాద్, మహా:** సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో తెలుగు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే యోచనలో ఉన్నారు. ఈ మేరకు నిర్మాణ నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలు, బెనిఫిట్ షోలపై చర్చిస్తామని నాగవంశీ అన్నారు. నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకూ మహారాజ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ సినిమా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ సినిమా విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా అని అడగ్గా ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ అపలేరని ఈసారి నుంచి కస్త జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుందని, ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలం అన్నవారు ఒకవేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా అని తెలిపారు. వారి పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటామని, ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు.

## హైదరాబాద్‌లోనే ఉంటాం

**సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా అని ప్రశ్నించగా తాను డబ్బు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తానన్నారు. ఇండస్ట్రీకి ఏపీ గవర్నమెంట్ నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అలానే అప్పటి నుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా ఆయన సపోర్టు చేస్తునే ఉన్నారని తెలిపారు.**

## ఏడాదిన్నరలో 10 లక్షల జాబ్స్




(మొదటిపేజీ తరువాయి)

ఇది ఒక భారీ రికార్డు. నిజాయితీ, పారదర్శకతతో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందుతున్నారు" అని మోదీ తెలిపారు.

**అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం**

"2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. మేం ఆ ప్రతిజ్ఞను విశ్వసిస్తున్నాం. ఎందుకంటే దేశంలోని ప్రతి విధానం, నిర్ణయంలో ప్రతిభావంతులైన యువత పాత్ర ఉంది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి ఒక్కటి యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించిన కార్యక్రమాలే" అని ప్రధాని మోదీ చెప్పారు. జాబ్ రిక్రూట్‌మెంట్‌లో అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారని పేర్కొన్న మోదీ, వారు ప్రతి రంగంలో స్వయం ప్రతిపత్తిని సాధించడం తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలకు 26 వారాల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి కెరీర్‌లో ఎంతో దోహదపడిందని చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద నిర్మించిన ఇళ్లల్లో మహిళలే ఎక్కువ మంది యజమానులని ఆయన వెల్లడించారు.



# ఇంటెలిజెన్స్ డీజీ కుమారుడి పెళ్లికి హాజరైన సీఎం

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి కుమారుడి వివాహానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో ఆదివారం రాత్రి డీజీ శివధర్‌రెడ్డి కుమారుడు కార్తీక్,అర్షి దంపతులను సీఎం దపంతులు ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి మంత్రులు, రాజకీయ నాయకులు, పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖలకు చెందిన అధికారులు, బంధుమిత్రులు హాజరై కార్తీక్, అర్శిలను దీవించారు.

# తీన్మార్ మల్లన్న ఫిర్యాదు



**హైదరాబాద్, మహా:** పుష్ప2 సినిమా డైరెక్టర్ సుకుమార్, హీరో అల్లు అర్జున్, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సినిమాలో పోలీసులను కించపరిచేలా సన్నివేశం ఉందంటూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం మల్లన్న మాట్లాడుతూ... థియేటర్‌కు వెళ్లి సినిమా చూశానని, ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు దారుణంగా ఉన్నాయన్నారు. పోలీసుల పట్ల చిన్న చూపు చూసేలా సీన్లు ఉన్నాయన్నారు. ఇలాంటి సినిమాలను నిషేధించి, మంచి సినిమాలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సినిమాలు చేస్తున్న హీరో, తీస్తున్న దర్శక, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలన్నారు.

# స్మగ్లర్ హీరోకు అవార్డులా?

## బన్నీపై మరోసారి సీతక్క ఫైర్

(మొదటిపేజీ తరువాయి)




ఇక అల్లు అర్జున్, పుష్ప 2 సినిమాపై అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి దగ్గరి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క.. తాజాగా పుష్ప 2 సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పుష్ప 2 సినిమాలో హీరో ఒక ఎర్ర చందనం స్మగ్లర్ అని అలాంటి సినిమాకు అవార్డు ఇవ్వడం దేనికి సంకేతమని మంత్రి ప్రశ్నించారు. ఇక ఆ సినిమాలో స్మగ్లర్‌గా చేసిన అల్లు అర్జున్‌ను హీరో చేశారని పోలీసులను విలన్ చేశారని పేర్కొన్నారు. ఒక ఎర్రచందనం స్మగ్లర్ పోలీసుల బట్టలు విప్పించి నిలబెడితే ఆ హీరోకు జాతీయ స్థాయిలో అవార్డులు ఇవ్వడం ఏంటని సీతక్క ప్రశ్నించారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మండిపడ్డారు. మహారాష్ట్రలో రెండు హత్యలు చేసిన నిందితుడు పుష్ప 2 సినిమా చూస్తూ దొరికాడని ఇలాంటి సినిమాలు సమాజంలో నేరాలు పెంచేవిగా ఉన్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అదే సమయంలో సమాజంలో మానవతా దృక్పథాన్ని పెంచే విధంగా సినిమాలు తీయాలని ఆమె అభిప్రాయపడ్డారు. జై భీమ్ వంటి సందేశాత్మక చిత్రాలకు అవార్డులు రాలేదని, అలాంటి సినిమాలకు ప్రోత్సహకాలు లేవని ఆమె ఘాటుగా స్పందించారు. గత కొన్ని రోజులుగా పుష్ప 2 సినిమా, అల్లు అర్జున్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# హైకోర్టులో కేసీఆర్, హరీష్ రావు క్వాష్ పిటిషన్స్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో విచారణ జరిపిన న్యాయస్థానం కేసీఆర్, హరీష్ రావుకు జూలైలో నోటీసులు పంపింది. అయితే తాజాగా ఆ నోటీసులు కొట్టివేయాలని వారిద్దరూ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు వేశారు.

**ప్రజాధనం లూటీ**

ఇక మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో సరైనా రూల్స్ పాటించకుండా నిర్మాణాలు చేపట్టారని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా దీనివల్ల ప్రజాధనం భారీగా వృథా అయిందంటూ ఫిటిషనర్ పేర్కొన్నాడు. అయితే దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కేసీఆర్, హరీశ్‌రావు సహా మరో ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు సోమవారం పిటిషన్లు దాఖలు చేశారు. అయితే వీరి పిటిషన్లపై మంగళవారం న్యాయస్థానం విచారణ చేపట్టనుంది.

# రానున్న రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ

## పంట రుణాలందివ్వడంలో వేగం పెరగాలి

### సకాలంలో రుణాలు అందకపోతే అది వృథా

### బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన




పంట రుణాల పంపిణీలో వేగవంతం చేయాలని, మ్యాచింగ్ గ్రాంట్లు, రాయితీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్ లో నేడు జరిగిన స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై భట్టి విక్రమార్క చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూడబోతున్నామని, దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రైతులకు సకాలంలో రుణాలు అందకపోతే అది వృథా అని, రబీ పంట రుణాల పంపిణీలో వేగం పెంచి రైతులకు సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్స్ కు సూచించారు. త్వరలో రీజినల్ రింగ్ రోడ్డు పనులకు టెండర్లు పిలుస్తామని, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయబోతున్నామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయం సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు.

**రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకునే పథకాలు**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాల రూపకల్పన చేయాలని బ్యాంకర్లకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన డ్రోన్లను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ప్రదర్శన ప్రాజెక్టును బ్యాంకర్లు సొంతంగా నిర్వహించేలా చేయాలని సూచించారు. బ్యాంకులపై ప్రజల్లో విశ్వాసం కోల్పోతే అది భవిష్యత్ కు నష్టం అన్నారు. బ్యాంకులు ఇచ్చిన అప్పులపై అజమాయిషీ లేకుండా పోయిందన్నారు. బ్యాంకు అప్పులను తిరిగి కట్టేవాళ్లు కడుతుంటే ఎగ్గొట్టేవాళ్లు ఎగ్గొడుతూనే ఉన్నారని దాంతో అర్థం లేకుండా పోతుందన్నారు.

# 2025

## జనవరి నుండి సరికొత్తగా

## Mahaaaaaah

# మహా పత్రిక

**దమ్మున్న వార్తల వేదిక**

రంగు పూసుకున్న పత్రిక కాదు.. రాజీలేని పత్రిక

FOLLOW: @MAHAADAILY



# AMMA NEWS NETWORK

EDITORIAL ఎడిటోరియల్

# ఎవరు గొప్ప? ముఖ్యమంత్రా! నటుడా!

తెలుగు సినీపరిశ్రమ,హీరోయిన్లు,రాజకీయాలు,మాదకద్రవ్యాలు,నేరాలు తెలంగాణలో కలగాపులగంగా మారాయి. ఇవన్నీ ఒకదానికొకటి పెనవేసుకుపోవడం 2014 నుంచే కనిపిస్తున్న పరిణామం.ఆయా రంగాలన్నీ దేనికవే వేర్వేరు 'క్యారెక్టర్' కలిగినవి. కానీ ప్రతిపక్షం బిఆర్ఎస్ చూపుతున్న అత్యుత్సాహంతో తెలంగాణ సమాజం నివ్వెరపోతున్నది. సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటన రేవతి అనే మహిళ దుర్మరణం వెనుక నటుడు అల్లు అర్జున్ తప్పిదం ఉన్నట్టు తేలిపోయింది.అయితే అల్లు అర్జున్ 'అత్యుత్సాహానికి' బిఆర్ఎస్ ఎందుకు హారతులు పడుతున్నదో తెలియదు.





- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

తెలుగు సినీపరిశ్రమ,హీరోయిన్లు,రాజకీయాలు,మాదకద్రవ్యాలు,నేరాలు తెలంగాణలో కలగాపులగంగా మారాయి. ఇవన్నీ ఒకదానికొకటి పెనవేసుకుపోవడం 2014 నుంచే కనిపిస్తున్న పరిణామం. ఆయా రంగాలన్నీ దేనికవే వేర్వేరు 'క్యారెక్టర్' కలిగినవి. కానీ ప్రతిపక్షం బిఆర్ఎస్ చూపుతున్న అత్యుత్సాహంతో తెలంగాణ సమాజం నివ్వెరపోతున్నది. సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటన రేవతి అనే మహిళ దుర్మరణం వెనుక నటుడు అల్లు అర్జున్ తప్పిదం ఉన్నట్టు తేలిపోయింది.అయితే అల్లు అర్జున్ 'అత్యుత్సాహానికి' బిఆర్ఎస్ ఎందుకు హారతులు పడుతున్నదో తెలియదు.'జాతీయ మహా నటుడ్ని అరెస్టు చేస్తారా?' అంటూ ఆగమేఘాల మీద కేటీఆర్ ట్వీట్ చేయవలసిన అవసరం ఏమిటి? తమ పార్టీ మాత్రమే సినీ పరిశ్రమకు 'మిత్రపక్షం'గా రుజువు చేయడానికి ఆయన ప్రయత్నించినట్టు కనిపించింది.

రేవతి అనే మహిళ మరణించిన దుర్ఘటన,ఆమె కొడుకు కోమాలోకి వెళ్లిపోవడం,ఆ సమయంలో థియేటర్ దగ్గర నెలకొన్న పరిస్థితులు,ఇతర అంశాలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు.సీఎం ప్రసంగం ముగిసీ ముగియగానే అల్లు అర్జున్ మీడియా సమావేశం పెట్టడం వెనుక 'ఒక రాజకీయ పార్టీ' ప్రోత్సాహం,నైతిక మద్దతు ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి. రేవంత్ రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి. అల్లు అర్జున్ ఒక నటుడు. ముఖ్యమంత్రి ప్రకటనకు వ్యతిరేకంగా,ప్రత్యర్థి రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. ఒక నటుడు మీడియా సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పేరు కూడా ప్రస్తావించకుండానే,ఆయనపై నిందలు వేశారు. తన 'క్యారెక్టర్ అసాసినేషన్' చేస్తున్నారని అన్నారు. తొక్కిసలాటలో మహిళ దుర్మరణం ఘటన గురించి పోలీసులు థియేటర్ లోపలి వచ్చి తనకు చెప్పలేదని చెప్పారు. సిటీ పోలీసు కమిషనర్ సీవీ. ఆనంద్ మీడియా సమావేశం నిర్వహించి అల్లు అర్జున్ బండారం బయటపెట్టారు. రుజువుగా వీడియోను కూడా ప్రదర్శించారు. ఏ రాజకీయ పార్టీ నాయకుల మద్దతుతో అల్లు అర్జున్ మీడియా సమావేశం పెట్టారోగానీ,ఆయన చేత అన్నీ అబద్ధాలు చెప్పించినట్టు వెల్లడయ్యింది.

ఒక విషాద ఘటనలో ఒక మహిళ తన నిండు ప్రాణాలు కోల్పోయింది.ఆమె కొడుకు మృత్యువుతో పోరాడుతున్నాడు.రేవంత్ రెడ్డిని ఎలా అప్రదిష్ట పాల్జేయాలి? అనే అంశంపై ప్రధాన ప్రతిపక్షం ఫోకస్ ఉన్నందున ఆ ఘటనల కన్నా అల్లు అర్జున్ అరెస్టు ఘటనే ఆ పార్టీకి ప్రాధాన్యంగా మారింది.మొత్తంమీద అల్లు అర్జున్ గొప్ప నటుడు కావచ్చు కానీ ఆయన ఒక పౌరుడు.ప్రధానమంత్రులు,ముఖ్యమంత్రులే చట్టానికి అతీతులు కానప్పుడు అల్లు అర్జున్ ఎలా అతీతమవుతారు.ఇక పాపులారిటీ విషయానికి వస్తే,సినీ రంగంలో అల్లు అర్జున్,చిరంజీవి లేదా మరో నటుడు పాపులర్ కావచ్చు.రాజకీయాల్లో రేవంత్ రెడ్డి పాపులర్. తెలంగాణ రాజకీయాల్లో 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ ఒక 'స్టార్'.ఆయన వెలిగి ఆరిపోయారు.ఎవరు ఒప్పుకున్నా,ఒప్పుకోకపోయినా,ఎవరికీ ఇషమున్నా, లేకపోయినా రేవంత్ రెడ్డి ప్రస్తుతం 'తెలంగాణ స్టార్'గా వెలిగిపోతున్నారు.ఎప్పుడయినా సరే,రంగస్థలంపై ఒకసారికి 'ఒక్కరి'పైనే ఫ్లాష్ లైట్లుంటాయి. అతను తప్ప మరొకరు ఆ వెలుతురులో కనిపించరు.ఇప్పటి సన్నివేశంలో ఆ స్టార్ రేవంత్ మాత్రమే! తమ సూపర్ స్టార్ లేదా మెగా స్టార్ కేటీఆర్ అని బిఆర్ఎస్ నాయకులు,శ్రేణులు సంబరపడవచ్చు,అది వారిష్టం. వారి భక్తి. తప్పుబట్టవలసిన పని లేదు.

తాతలు,తండ్రుల వారసత్వం పేరు చెప్పకొని తాను రాజకీయాల్లో ఈ స్థాయికి రాలేదని, 'తొక్కుకుంటూ' ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చానని అసెంబ్లీలో ఆయన గర్జించారు. "నల్లమల అడవుల్లో క్రూరమృగాల మధ్య పెరిగి పెరిగాను,వీళ్ళెంత"! అని కేటీఆర్,హరీశ్ లను ఆదేశించి ప్రసంగించిన తీరు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ ఆకట్టుకున్నది.రేవంత్ రెడ్డి అసలు హీరో అని,అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా ప్రవర్తించారంటూ నెటిజన్లు ఆన్ లైన్ లో కామెంట్లు పెడుతున్నారు.

తాతలు,తండ్రుల వారసత్వం పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లో ఈ స్థాయికి రాలేదని,'తొక్కుకుంటూ' ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చానని అసెంబ్లీలో ఆయన గర్జించారు.''నల్లమల అడవుల్లో క్రూరమృగాల మధ్య పెరిగి పెరిగాను,వీళ్ళెంత''! అని కేటీఆర్,హరీశ్ లను ఆదేశించి ప్రసంగించిన తీరు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరికీ ఆకట్టుకున్నది.రేవంత్ రెడ్డి అసలు హీరో అని,అల్లు అర్జున్ బాధ్యతా రహితంగా ప్రవర్తించారంటూ నెటిజన్లు ఆన్ లైన్ లో కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి ట్రెండింగ్ లో ఉన్నారు.'సెలెబ్రిటీల' పట్ల పాలకవర్గాలు చూపే గౌరవ మర్యాదలు,ప్రత్యేక గుర్తింపునకు భిన్నంగా ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడాన్ని తెలంగాణ పౌర సమాజం స్వాగతిస్తున్నది. ఇదే సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల వైఖరిని నెటిజన్లు తప్పుబడుతున్నారు.

కాగా ''తెలంగాణలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి.తక్షణం పరిస్థితిని పునరుద్ధరించాలి'' అని బిఆర్ఎస్,బిజెపి నాయకులు ఆదివారం నుంచి ప్రకటనలు గుప్పిస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తమ అక్కసును,ఆగ్రహాన్ని వారు వెలిబుచ్చుతున్నారు.నిజానికి తెలంగాణలో గడచిన పది,పదిహేను రోజులుగా ఏమి జరుగుతోంది? శాంతి భద్రతలు అదుపు తప్పాయా? లేక ప్రతిపక్షాలు తమ కుటిల రాజకీయాలతో అదుపు తప్పాయో పరిశీలించవలసి ఉన్నది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ సమాజం ముందు 'దోషి'గా నిలబెట్టడానికి బిఆర్ఎస్,బీజేపీ కొన్ని నెలలుగా చేస్తున్న ప్రయత్నాలు భగ్నమవుతున్నాయి. లగచర్ల,దిలావర్ పూర్ ఘటనలతో పాటు,సంధ్య థియేటర్ ఘటనను తమకు అనుకూలంగా మలచుకొని పబ్బం గడుపుకోవడానికి,రేవంత్ ను అపఖ్యాతి పాలుచేయడానికి బిఆర్ఎస్ 'దూకుడు' ప్రదర్శిస్తున్నది.

'దబాయింపు' రాజకీయాలకు,ప్రత్యర్థులను 'బుల్డోజ్' చేసే వ్యవహారాలకు 'ట్రేడ్ మార్కు' బిఆర్ఎస్ పార్టీ అని కొందరు పరిశీలకులంటున్నారు.'ఫార్ములా ఈ రేసు' కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కానీ,ఆయనకు వెన్నుదన్నుగా నిలబడిన హరీశ్ రావు కానీ అసలు విషయం మాట్లాడకుండా 'దబాయింపు' రాజకీయం నడుపుతున్నారు. 54 కోట్ల రూపాయలను 'ఫార్ములా' రేసు కోసం మంజూరుకు గాను కేబినెట్ ఆమోదం లేదని చెప్పరు.అస్పష్టంగా చెబుతూ,విషయాలను దారి మళ్లిస్తూ 'నేనే కేబినెట్' అని కేటీఆర్ అంటున్నారు.'అవును కేటీఆర్ అంటేనే కేబినెట్' అని ఆయనకు హరీశ్ రావు సర్టిఫికెట్ ఇస్తున్నారు.

సినీ నటుడు అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా విడుదల వేళ సంధ్య థియేటర్ లోపలా,బయటా జరిగిన ఘటనలు 'ఫార్ములా ఈ' కేసును వెనక్కి నెట్టివేశాయి. ఒక సంఘటన మరిచిపోక ముందే మరొక ముఖ్యమైన ఘటన జరిగితే ఆ ఘటనే ఓవర్ టేక్ చేయడం సహజం. ''సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోవచ్చు.కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకోబోము.అల్లు అర్జున్ అరెస్టుపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయి. సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.

థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని,ఆ పిల్లవాన్ని హీరో పరామర్శించలేదు.అలాంటి మానవత్వం లేని వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు''. అని ముఖ్యమంత్రి రేవంత్ భావోద్వేగంతో చేసిన ప్రసంగాన్ని యావత్తు తెలంగాణ ప్రశంసిస్తున్నది.

దబాయింపు' రాజకీయాలకు,ప్రత్యర్థులను 'బుల్డోజ్' చేసే వ్యవహారాలకు 'ట్రేడ్ మార్కు' బిఆర్ఎస్ పార్టీ అని కొందరు పరిశీలకులంటున్నారు.'ఫార్ములా -ఈ రేసు' కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కానీ,ఆయనకు వెన్నుదన్నుగా నిలబడిన హరీశ్ రావు కానీ అసలు విషయం మాట్లాడకుండా 'దబాయింపు' రాజకీయం నడుపుతున్నారు. 54 కోట్ల రూపాయలను 'ఫార్ములా' రేసు కోసం మంజూరుకు గాను కేబినెట్ ఆమోదం లేదని చెప్పరు.అస్పష్టంగా చెబుతూ,విషయాలను దారి మళ్లిస్తూ 'నేనే కేబినెట్' అని కేటీఆర్ అంటున్నారు.'అవును కేటీఆర్ అంటేనే కేబినెట్' అని ఆయనకు హరీశ్ రావు సర్టిఫికెట్ ఇస్తున్నారు.

రేవతి దుర్మరణం ఘటనకు అల్లు అర్జున్ ఏ మేరకు బాధ్యుడు అన్నది కోర్టు తీర్పునిస్తుంది.అయితే కేసులో నిందితునిగా ఉన్న అల్లు అర్జున్ మీడియా సమావేశం పెట్టి 'నా తప్పేమీ లేదు' అని తనకు తానే నిర్దోషి అని తీర్పు ఇచ్చుకోవడం ఆశ్చర్యం కలిగించే అంశం. మధ్యంతర బెయిలుపై విడుదల అయిన నిందితుడు విలేకరుల సమావేశం పెట్టి తనకు తాను సర్టిఫికెట్ ఇచ్చుకోవడం ఒక వింత.అల్లు అర్జున్ ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టాలని బిఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ఇకపై 'బెనిఫిట్ షో'లు,టికెట్ల రేట్ల పెంపు ఉండదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పడంతో అటు సినీ పరిశ్రమ,ఇటు ఆ పరిశ్రమకు తామే రక్షకులమని భావిస్తున్న బిఆర్ఎస్ పార్టీల గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది.సీఎం ఇంత కఠినంగా నిర్ణయాలు తీసుకుంటారని,కటువుగా వ్యవహరిస్తారని బహుశా వాళ్ళు ఊహించి ఉండకపోవచ్చు.

రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తించజాలమని రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ విధాన నిర్ణయం తీసుకోవచ్చు.అల్లు అర్జున్ లాంటి నటులకు,లేదా సినీ రంగ ప్రముఖులకు సమస్య ఏమిటి? వాళ్ళు కూడా సీఎంగా రేవంత్ ను గుర్తించడానికి నిరాకరిస్తున్నారా?సంధ్య థియేటర్ దుర్ఘటన తర్వాత సినీ ప్రముఖుల బృందమెవరూ ముఖ్యమంత్రి రేవంత్ ను లేదా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసిన దృశ్యాలేవీ కనిపించలేదు. తాము ఈ సమాజంలో గొప్ప వాళ్లమని అహంకారంతో వ్యవహరిస్తూ ఆకాశంలో విహరించే సినీ నటులను రేవంత్ రెడ్డి నేల మీదకు దింపగలిగారు. వాళ్లకు ప్రత్యేక చట్టాలు ఏమీ లేవన్న వాదనను ఎవరూ తిరస్కరించలేరు.

రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తించజాలమని రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ విధాన నిర్ణయం తీసుకోవచ్చు. అల్లు అర్జున్ లాంటి నటులకు,లేదా సినీ రంగ ప్రముఖులకు సమస్య ఏమిటి? వాళ్ళు కూడా సీఎంగా రేవంత్ ను గుర్తించడానికి నిరాకరిస్తున్నారా?సంధ్య థియేటర్ దుర్ఘటన తర్వాత సినీ ప్రముఖుల బృందమెవరూ ముఖ్యమంత్రి రేవంత్ ను లేదా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేసిన దృశ్యాలేవీ కనిపించలేదు.

ఇన్నాళ్లు సీఎం రేవంత్ ను రకరకాలుగా తూలనాడిన కేటీఆర్,హరీశ్ రావుల నోరు మూయించగలిగారు.''ఎవరూ పుట్టుకతోనే ధైర్య సాహసాలు వెంట తెచ్చుకోరు.చివరకు నెపోలియన్ కూడా యుద్ధరంగంలోకి దిగవలసి వచ్చింది.యుద్ధం అంటే విజయమో,వీర స్వర్గమో !క్రమంగా అన్ని రంగాలలోనూ ధైర్యంగా ఎలా ఉండాలో అభ్యసించాడు.ధైర్యానికి ఉన్న గొప్ప శక్తి ఏమిటో అతను తెలుసుకున్నాడు..నెపోలియన్ ఆకారం శారీరకంగా చిన్నగా ఉంటుంది''. అయినా ఆయన దేనికీ వెరవకుండా పని చేసుకుంటూ పోయాడు.రేవంత్ రెడ్డిని కేటీఆర్ అనేక సందర్భాల్లో 'బాడీ షేమింగ్' చేస్తుంటారు.'పొట్టి నాయుడు' అనో,'చిట్టి నాయుడు' అనో,'చిల్లర గాడు'... ఎన్ని విధాలుగా జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసినా చలించకుండా తన ప్రభుత్వాన్ని సుస్థిరంగా ఎలా ఉంచాలి?2028 ఎన్నికల నాటికి మళ్ళీ ఎలా అధికారంలోకి రావాలి? అనే అంశాలపైనే సీఎం 'ఫోకస్'గా వెడుతున్నారు.రాజకీయంగా బిఆర్ఎస్ ను నిర్వీర్యం చేసే ప్రణాళికలను రచించే పనిలో రేవంత్ ఉన్నారు.

రేవతి దుర్మరణం ఘటనకు అల్లు అర్జున్ ఏ మేరకు బాధ్యుడు అన్నది కోర్టు తీర్పునిస్తుంది.అయితే కేసులో నిందితునిగా ఉన్న అల్లు అర్జున్ మీడియా సమావేశం పెట్టి 'నా తప్పేమీ లేదు' అని తనకు తానే నిర్దోషి అని తీర్పు ఇచ్చుకోవడం ఆశ్చర్యం కలిగించే అంశం.మధ్యంతర బెయిలుపై విడుదల అయిన నిందితుడు విలేకరుల సమావేశం పెట్టి తనకు తాను సర్టిఫికెట్ ఇచ్చుకోవడం ఒక వింత.అల్లు అర్జున్ ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టాలని బిఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ఇకపై 'బెనిఫిట్ షో'లు,టికెట్ల రేట్ల పెంపు ఉండదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పడంతో అటు సినీ పరిశ్రమ,ఇటు ఆ పరిశ్రమకు తామే రక్షకులమని భావిస్తున్న బిఆర్ఎస్ పార్టీల గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది.

## చోలా భాతురే

మహా: 'చోలా భాతురే' వంటకానికి సంబంధించి తెలుసుకునేందుకు నెటిజన్స్ నెట్టింటా తెగ సెర్చ్ చేస్తున్నారంటా. ఈ వంటకం స్పెషాలిటీ ఏమిటి..? దీనిని ఎలా తయారు చేస్తారు..? ఈ వంటకం ఎక్కడెక్కడ లభ్యమవుతుంది..? ఎందుకు ఈ వంటకానికి జనాలు అంత ఇంపార్టెన్స్ ఇస్తుంటారు..? అనే వివరాలను తెలుసుకునేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారట. అయితే, చోలా భాతురే వంటకం వివరాలకు వస్తే ఢిల్లీతో పాటు పలు ప్రాంతాల్లో దీనికి ఎక్కువగా ప్రియారిటీ ఇస్తారు. చాలా ఇష్టాంగా చాలా భాతురేను తీసుకుంటారు. ఢిల్లీలోని ప్రముఖ ఐకానిక్ క్వాలిటీ రెస్టారెంట్ లో ఈ వంటకం చాలా స్పెషాల్. ప్రత్యేకంగా చోలా భాతురేను తినేందుకే ఈ రెస్టారెంట్ గా భారీగా కస్టమర్స్ వస్తుంటారు. చోలా భాతురే వంటకం ఢిల్లీతోపాటు యూపీలో కూడా ఎక్కువగా ప్రాచుర్యంలో ఉంది. అక్కడి ప్రజలు అల్ప ఆహారంగా తీసుకుంటారు. ఇంకొంతమంది దీనిని స్ట్రీట్ ఫుడ్ అని చెబుతుంటారు.






### తయారీ విధానం

భతూరే.. ముందుగా మైదా పిండిని తీసుకుంటారు. దానికి కొంత వేడి నీటిని, అవసరమైనంత నూనెను జోడిస్తారు. ఆ తరువాత ఆ మొత్తాన్ని మిక్స్ చేస్తారు. అనంతరం దానిని పూరీల వలే చేస్తారు. వీటిని పూరీల కన్నా పెద్ద సైజులో తయారు చేస్తారు. దీంతో భతూరే తయారైపోతుంది. చోలా.. శెనగ గింజలను తీసుకుని వాటిని ఉడికిస్తారు. అందులో జీలకర్ర, కొత్తిమీర గింజలు, పసుపు, కారం, మసాలా దినుసులను జోడిస్తారు. వీటితోపాటు టమటా, పచ్చిమిర్చీ, క్యారట్ తోపాటు పలు ఇతర వస్తువులను కూడా జోడిస్తారు. అదనపు రుచి కోసం ఉల్లిపాయలు, వెల్లుల్లి, అల్లంను కూడా జోడిస్తారు. దీంతో చోలా తయారైపోతుంది. ఈ రెండింటి కలయికనే చోలా భాతురే.

ఈ వంటకాన్ని భుజించిన తరువాత లస్సీని అందస్తారు. దీంతో ఈ వంటకం తృప్తినిస్తుందని భోజన ప్రియులు చెబుతుంటారు. ఇదిలా ఉంటే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ఫ్యామిలీతో కలిసి తాజాగా ఢిల్లీలోని ప్రముఖ ఐకానిక్ క్వాలిటీ రెస్టారెంట్ కు వెళ్లారు. ఈ సందర్భంగా వారు చోలే భూతురేతోపాటు పలు రకాలైన వంటకాలను వారు ఆర్డర్ చేశారు. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోలను రాహుల్ గాంధీ తన వాట్సాప్ స్టేటస్ లో పెట్టారు. చోలా భాతురే వంటకంతోపాటు పలు రకాల వంటకాలను టేస్ట్ చేసినట్లు అందులో ప్రత్యేకంగా పేర్కొన్నారు. మీరు కూడా వెళితే చోలే భాతురేను టేస్ట్ చేయండి అంటూ రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలో చోలా భాతురే గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp-
7436939999



## ప్రముఖ సినీ దర్శకుడు శ్యాంబెనెగల్ కన్నుమూత

**హైదరాబాద్, మహా :** దిగ్గజ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూశారు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్యామ్ బెనెగల్ (90) ఈరోజు సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఈ వార్తను ఆయన కుమార్తె పియా బెనెగల్ ధృవీకరించారు. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరిలో డిసెంబర్ 14వ తేదీన శ్యామ్ బెనెగల్ జన్మించారు. బెనెగల్ నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నుండి ఎకనామిక్స్ లో పట్టభద్రుడయ్యాడు. కాపీ రైటర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన బెనెగల్ 1962లో గుజరాతీలో తన మొదటి డాక్యుమెంటరీ చిత్రం ఘేర్ బేతా గంగా (గంగా నది వద్ద) తీశాడు. 2005లో సినిమా రంగంలో భారతదేశ అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించారు. 1976లో భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. 1991లో కళల రంగంలో ఆయన చేసిన కృషికి పద్మ భూషణ్ లభించింది. అతని విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబైదా, సర్దారీ బేగం ఉన్నాయి.

### జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ జడ్జ్ రామసుబ్రమణియన్

**మహా:** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి) కొత్త చైర్మన్‌గా, సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి వి.రామసుబ్రమణియన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రా పదవీకాలం జూన్ 1వ తేదీతో ముగియగా.. ఆ తర్వాత తాత్కాలిక చైర్‌పర్సన్‌గా విజయ భారతి సయానీ నియమితులయ్యారు. తాజాగా పూర్తిస్థాయి చైర్మన్‌గా రామ సుబ్రమణియన్ నియమితులయ్యారు.

# అల్లుడి కోసం మామ

## రంగంలోకి దిగిన కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి

### గాంధీ భవన్ కు వచ్చిన కంచర్ల.. కలిసేందుకు నిరాకరించిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, మహా :** హీరో అల్లు అర్జున్ ఎపిసోడ్ ఊహించని మలుపులు తిరుగుతోంది. అల్లు అర్జున్ వ్యవహారం సినీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ వ్యవహారానికి కొనసాగింపుగా ఇక నుంచి తెలంగాణలో బెనిఫిట్ షో టికెట్ ధరల పెంపు ఉండదని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. పుష్ప ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహంగా ఉన్నారన్న విషయం స్పష్టమైంది. దీంతో అల్లు అర్జున్ మామ ప్రస్తుత కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర రెడ్డి రంగంలోకి దిగారు. కానీ, కాంగ్రెస్ అగ్ర నేత నుంచి తిరస్కారం తప్పలేదు. దీంతో, శేఖర్ రెడ్డి ఏం చేయబోతున్నారనేది కీలకంగా మారుతోంది. అల్లు అర్జున్ పైన కేసు కొనసాగుతోంది. అల్లు అర్జున్ తాజా మీడియా సమావేశం కారణంతో అతని కండీషనల్ బెయిల్ రద్దు కోరుతూ పోలీసులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రతిష్టంభనను తొలగించేందుకు వీలుగా చంద్రశేఖర్ రెడ్డి రంగంలోకి దిగారన్న ప్రచారం సాగుతోంది. అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ లో ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ పరంగా తనకున్న పరిచయాలతో ప్రతిష్టంభనను తొలగించేందుకు సన్నద్ధమయ్యారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సోమవారం గాంధీ భవన్ లో శేఖర్ రెడ్డి ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ తో కలిసే ప్రయత్నం చేసారు. ప్రస్తుతం అల్లు అర్జున్ ఎపిసోడ్ పైనే చర్చిస్తారని భావించిన దీపా దాస్ మున్షీ ఈ వివాదంలో జోక్యం చేసుకునేందుకు ఆసక్త చూపించలేదని పార్టీ వర్గాల సమాచారం.



దీంతో, దీపాదాస్ మున్షీ తనను కలిసేందుకు వచ్చిన శేఖర్ రెడ్డిని కలవలేదు. కొద్ది సేపు నిరీక్షించిన తరువాత శేఖర్ రెడ్డి గాంధీ భవన్ నుంచి వెళ్లిపోయారు.

గతంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన శేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో చేరారు. 2023 ఎన్నికల్లో సీటు కోసం చివరి నిమిషం వరకు ప్రయత్నం చేసారు. శేఖర్ రెడ్డికి సీటు ఇస్తే అల్లు అర్జున్ ప్రచారం చేస్తారనే ప్రచారం జరిగింది. కానీ, శేఖర్ రెడ్డికి సీటు రాలేదు. అల్లు అర్జున్ అరెస్ట్ తరువాత శేఖర్ రెడ్డి మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తారనే ప్రచారం తెర మీదకు వచ్చింది. ఇక, ఇప్పుడు ఈ వివాదం ముదరటంతో దీపాదాస్ మున్షీని కలిసేందుకు వచ్చినట్లు తెలుస్తోంది. రేవంత్ ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకోవటం.. రేవంత్ వ్యాఖ్యల తరువాత అల్లు అర్జున్ చేసిన కామెంట్స్ తో మంత్రులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అల్లు అర్జున్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. బాధిత కుటుంబానికి 20 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సంధ్యా థియేటర్ లో అల్లు అర్జున్ పైన పోలీసులు వీడియో విడుదల చేసారు. ఇక, వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలతో దీపాదాస్ మున్షీ ఇప్పుడు శేఖర్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వటం ద్వారా కొత్త విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లుగా భావించారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో, అల్లు అర్జున్ ఎపిసోడ్ లో రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తిని పెంచుతోంది.

## భద్రతా బలగాలే లక్ష్యంగా..మందుపాతరలు

### నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు.. తప్పిన పెనుప్రమాదం



**చర్ల,మహా:** ఛత్తీస్‌గఢ్,నారాయణపూర్ జిల్లా కచ్చపాల్‌టోకే మధ్య కొండపై నుంచి 15 ఐఈడీలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న ఐఈడీని భద్రతా ప్రమాణాల ప్రకారం ధ్వంసం చేశారు .రెండు రోజుల క్రితం ఇదే స్థలంలో జరిగిన పేలుడులో ఇద్దరు డీఆర్‌జీ సైనికులు గాయపడ్డారు.దీంతో నారాయణపూర్ జిల్లాలో నక్సల్స్ వ్యతిరేక ఆఫరేషన్ నిర్వహిస్తుండగా నవీన్ క్యాంప్ కచ్చపాల్ నుండి DRG మరియు BSF సంయుక్త బృందం యాంటీనక్సల్ ఆపరేషన్ కోసం టోక్‌ముస్సార్ గ్రామానికి వెళ్ళగా కచ్చపాల్‌టోకే ప్రాంతంలోని జరిపిన సోదాల్లో భద్రతా బలగాలు టోకే అడవుల్లో 15 ఐఈడీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మావోయిస్టులు భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు ఐఈడి అమర్చగా వాటిని కనిపెట్టిన బాంబ్ స్క్వాడ్ బృందం IEDని నిర్వీర్యం చేసింది.15 ఐఇడిలు ఒక్కొక్కటి సుమారు 5 కిలోల బరువున్నాయని... ఆ ప్రాంతంలో పేలుడు పదార్థాల సంబంధించిన విద్యుత్ తీగలు, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఐఈడీని సైనికులు నిర్వీర్యం చేయడంతో భారీ ప్రమాదం తప్పింది.

## భార్యతో హనీ ట్రాప్ చేయించి ఆటోడ్రైవరు హత్య

### నిందితులను పట్టించిన ఆటో బంపర్

#### ఏడాది క్రితం జరిగిన ఆటో డ్రైవర్ హత్యలో ట్విస్టు

**హైదరాబాద్, మహా :** ఎంత పెద్ద నేరస్థుడైనా చట్టం నుంచి తప్పించుకోలేడు. ఏదో ఒక రోజు కటకటాల్లోకి వెళ్లాల్సిందే. నేరం జరిగిన స్థలంలోనో, ఇతర చర్యల్లోనో నేరస్తుడు వదిలేసే చిన్న క్లూ అతడిని పట్టిస్తుంది. తాజాగా హైదరాబాద్‌లో అటువంటి ఘటనే వెలుగు చూసింది. ఓ ఆటో డ్రైవర్ ఏడాది క్రితం అదృశ్యం కాగా.. తాజాగా అతడి మర్డర్ మిస్టరీ వీడింది. కూతుర్ని కిడ్నాప్ చేశాడని.. భార్యతో హనీ ట్రాప్ చేయించి ఆ డ్రైవర్‌ను హత్య చేశాడో వ్యక్తి. అనతరం అతడి ఆటోను ఇంటికి తీసుకెళ్లి నడుపుకుంటున్నాడు. ఆటోకు ఉన్న బంపర్ కారణంగా ఏడాది తర్వాత పోలీసులకు చిక్కాడు. ఈ కేసులో సినిమాను మించిన ట్విస్టులు ఉన్నాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మురళీ రెడ్డి క్యాబ్‌డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. నగరంలోని జగద్గిరిగుట్ట బీరప్పనగర్‌లో భార్య ద్వారక, కుమార్తె (14) తో ఉండేవాడు. కుమార్తె స్థానికంగా ఓ స్కూల్ లో చదివేది. అయితే కరోనా సమయంలో క్లాసుల కోసం ట్యాబ్ తీసుకుంది. ఆ త్వరాత ట్యాబ్ సాయంతో సోషల్ మీడియాలో రీల్స్ చేసేది. స్నాప్‌చాట్ ద్వారా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన ఆటోడ్రైవరు కుమార్ (30) పరిచయమయ్యాడు. కుమార్‌కు గతంలోనే వివాహం కాగా.. భార్యతో విభేదాలతో బోరబండలోని అక్క వద్ద ఉండేవాడు. తనకు మూవీ డైరెక్టర్స్ తెలుసునని సినిమా ఛాన్స్‌లు ఇప్పిస్తానని కుమార్ బాలికను ట్రాప్ చేశాడు.

అతడి మాటలు నమ్మి 2023 జనవరిలో ఇంటి నుంచి వెళ్లిపోయి కుమార్ దగ్గరికి చేరుకుంది. వారం పాటు అమీర్‌పేటలోని ఓ గదిలో బాలికను ఉంచిన కుమార్ తన కోరిక తీర్చాలంటూ బాలికను వేధించాడు. భయపడిన బాలిక అక్కడ్నుంచి తప్పించుకుంది. రోడ్డుపై అనుమానాస్పదంగా కనిపించటంతో పోలీసులు బాలిక వివరాలు అడగ్గా తాను అనాథనని చెప్పింది. దీంతో నింబోలిగడ్డలోని ప్రభుత్వ బాలిక సంరక్షణ గృహానికి బాలికను తరలించారు. అయితే కూతురు గురించి వెతికి ఆమె కనిపించకుండా పోయేసరికి ఆమె వాడే ట్యాబ్‌ను తండ్రి పరిశీలించాడు. అందులో కుమార్‌తో చేసిన వాట్సప్ చాటింగ్ గమనించాడు. విషయం బయట తెలిస్తే పరువు పోతుందని ఎలాగైనా తాను కుమార్‌ను పట్టుకుని కుమార్తెను రక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. భార్య ద్వారక ఫోన్ నంబరు నుంచి కుమార్‌తో చాటింగ్ చేయించాడు మురళి. ద్వారక యుక్త వయస్సులో ఉన్నప్పటి ఫోటోలు పంపిస్తూ కుమార్‌ను హనీ




ట్రాప్ చేశారు. నెలన్నర చాటింగ్ తర్వాత మురళి 2023 మార్చిలో మియాపూర్‌కు రప్పించారు. మురళి బావమరిది ఇంట్లో అతడ్ని తాళ్లతో కట్టేసి కర్రలతో కొట్టారు. అయినా తనకేం తెలియదని కుమార్ చెప్పాడు. ఆ తర్వాత అతడు స్పృహ తప్పి పడిపోవటంతో చనిపోయాడని భావించారు.


కుమార్‌ను కారు డిక్కీలో వేసుకుని అదే రోజు రాత్రి కోదాడ సమీపంలోని సాగర్ కాలువ వద్దకు తీసుకొచ్చారు. కుమార్ నడుముకు రాళ్లుకట్టిన మురళీ, అతడి భార్య కాలువలోకి విసిరేశారు. కుమార్ కనిపించక పోవడంతో కుటుబ సభ్యులు ఫిర్యాదు చేయగా బోరబండ పోలీసులు అప్పట్లో కేసు బుక్ చేశారు. ఆ తర్వాత 2023 డిసెంబరులో మురళికి సూర్యాపేట జిల్లా సఖి కేంద్రం నిర్వాహకులు ఫోన్ చేసి మీ కుమార్తె ఇక్కడే ఉందని చెప్పారు. అక్కడికెళ్లి మురళీ తన కుమార్తెను ఇంటికి తీసుకొచ్చాడు. అయితే హత్య తర్వాత కుమార్ ఆటోను మురళీ తన ఇంటికి తీసుకెళ్లాడు. రిజిస్ట్రేషన్ నంబరు మార్చి ఆ ఆటోను తానే నడుపుతున్నాడు. ఈనెల మొదటి వారంలో కుమార్ ఆటో మాదాపూర్ లో ఉండటాన్ని అతడి బావమరిది యోహన్ చూశాడు. ఆటో వెనుక బంపర్ ఆధారంగా అది కుమార్ ఆటోనే అని గుర్తించాడు. వెంటనే బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు మురళీని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం ఒప్పుకున్నాడు. దీంతో అతడిని, భార్య ద్వారకను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


# బుక్ ఫెయిర్ సూపర్ హిట్

## పుస్తకాలకు తగ్గని క్రేజ్.. తెలంగాణలోని జిల్లాల నుండి కూడా భారీగా సందర్శకులు


**పుస్తకాలు లేని గది ఆత్మ లేని శరీరం లాంటిది అంటాడు సిసిరో**
**చినిగిన చొక్కానైనా తొడుక్కో ఓ మంచి పుస్తకంకొనుక్కో - కందుకూరి వీరేశలింగం**
**పుస్తకమంటే ప్రపంచజ్ఞానం**
**పుస్తకమంటే వ్యక్తిత్వవికాసం**
**పుస్తకం హస్తభూషణం**







**హైదరాబాద్, మహా:** పుస్తకాలు మానవాళికి ఎంతో ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పుస్తకాల్లో ఉండే ప్రతి అక్షరం మనిషికి విజ్ఞానాన్ని అందించి ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తాయి. ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తాయి. అంతేకాదు యుద్ధాలకు సైతం పుస్తకాలు కారణమైన సందర్భాలున్నాయి. మనిషి వినూత్నంగా రాణించాలంటే పుస్తక పఠనం చాలా అవసరం. ఇటు ఆరోగ్యం విషయంలో కూడా పుస్తకపఠనం కీలక పాత్ర పోషిస్తుంది. పుస్తక పఠనం అలవాటు ఉన్న వ్యక్తులు భావ వ్యక్తీకరణలో ప్రాచుర్యం కనిపిస్తుంది. సాధారణ వ్యక్తులకు వీరికి చాలా తేడా కనిపిస్తుంది. పుస్తకానికి ఇంత ప్రియారిటీ ఉంటుంది కాబట్టి జనాలను పుస్తక పఠనం వైపు నడిపించాలన్న ఉద్దేశంతో నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 37వ జాతీయ పుస్తక ప్రదర్శనకు భారీ స్పందన లభిస్తుంది. దీంతో ఆ ప్రాంతమంతా సందర్శకుల తాకిడితో కిటకిటలాడుతోంది. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. డిసెంబర్ 29 వరకు ఇది కొనసాగనున్నది. పుస్తకప్రియులు, నగరవాసులు, విద్యార్థులు బుక్ ఫెయిర్ కు హాజరై సందడి చేస్తున్నారు. బుక్ ఫెయిర్ ప్రాంగణానికి మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు, సభా కార్యక్రమాల వేదికకు రచయిత్రి బోయి విజయ భారతి, పుస్తకాల వేదికకు తోపుడుబండి సాదిక్ గా నామకరణం చేశారు. పుస్తక స్టాళ్లతోపాటు ఇక్కడ తెలంగాణ రుచుల ఫుడ్ స్టాళ్లను కూడా ఏర్పాటు చేశారు. సెలవు దినాల్లో ఎక్కువగా జనాలు విజిట్ చేస్తున్నారని నిర్వాహకులు తెలుపుతున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి వచ్చి బుక్స్ ను తీసుకుంటున్నారు. దీంతో బుక్ ఫెయిర్ వద్ద పండుగ వాతావరణం కనిపిస్తుంది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు, కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విజిట్ చేశారు. స్టాళ్ల వద్దకు తమకు అవసరమైన బుక్స్ ను తీసుకుని సంతోషం వ్యక్తం చేశారు. పుస్తక ప్రదర్శన అనేది మంచి కార్యక్రమని, ఈ కార్యక్రమాన్ని భవిష్యత్ లో కూడా కంటిన్యూ చేయాలని కోరుతున్నారు. ఇకముందు నుంచి నిర్వహించే ప్రదర్శనలో తెలంగాణకు చెందిన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, విధానాలు, ఉద్యమాలు, పోరాటాలు, అమరవీరులు, కవులు, కళాకారులు, ఇతర విషయాలకు సంబంధించిన పుస్తక స్టాళ్లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని మహాఎన్ఎన్ ప్రతినిధులతో పలువురు చెప్పారు



### ఈసారి సాధ్యమైంది

చాలారోజుల నుంచి బుక్ ఫెయిర్ కు రావాలనుకుంటున్నాను. ఈసారి సాధ్యమైంది. ఇక్కడికి వచ్చాక ఫుల్ సంతోషంగా అనిపిస్తుంది. ఇక్కడ అన్ని రకాల బుక్స్ విక్రయిస్తున్నారు. ఇన్ని బుక్ లను చూస్తుంటే ఏ బుక్ తీసుకోవాలో అనే కన్ఫ్యూజన్ కూడా కలగుతుంది. బుక్ ఫెయిర్ ను మళ్లీ మళ్లీ విజిట్ చేయాలనిపిస్తుంది.


**- శిరీష, కుషాయిగూడ**

### వేల సంఖ్యలో తరలివస్తున్నారు



ఈ పుస్తక ప్రదర్శన మహోత్సవం ఈ నెల 29 వరకు కొనసాగుతుంది. ప్రతిరోజు బుక్ ఫెయిర్ కు వేల సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. పెద్ద ఎత్తున ఇక్కిడికి వచ్చి పుస్తకలను పర్చేస్ చేస్తున్నారు. 36 ఏళ్ల క్రితం సిటీ సెంటర్ లైబ్రరీలో బుక్ ఫెయిర్ ప్రారంభమైంది. కేవలం హైదరాబాదే కాదు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. దీంతో బుక్ ఫెయిర్ కు మంచి గుర్తింపు లభిస్తుంది. బుక్ ఫెయిర్ ముఖ్య ఉద్దేశం బుక్ ఫేవర్ చేయడమే. పుస్తకాలను చదివేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కువగా ప్రోత్సహించాలి. ప్రతిదీ డిజిటలైజేషన్ అవడం ద్వారా పుస్తకాలకు ఆదరణ తగ్గుతుంది. కానీ, పుస్తకాలను ప్రతి ఒక్కరితో చదివించేందుకే ఈ ప్రయత్నం. యువ కవుల సాహిత్యం, కథల పుస్తకాలు ఇక్కడ ప్రదర్శించబడుతున్నాయి.


**- కోయ చంద్రమోహన్, బుక్ స్టాల్ నిర్వాహకులు**



### పుస్తకాలను విక్రయించడం నాకు ఫ్యాషన్

బుక్ ఫెయిర్ లో మేం ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేశాం. ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రతి సారి మేం ఏపీ నుంచి ఇక్కడికి వచ్చి బుక్ స్టాల్ ను ఏర్పాటు చేస్తాం. చిన్నపిల్లల బుక్స్ ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. నాకు పుస్తకాలను విక్రయించాలనేది నాకు ఫ్యాషన్. అందుకే లాభాపేక్ష లేకుండా పుస్తకస్టాల్ ను ఏర్పాటు చేస్తున్నాం. యువత, సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్ ఎక్కువగా విజిట్ చేస్తున్నారు.


**- శ్రీనివాసరావు, విజయవాడ**



### థాట్స్ ఆఫ్ స్కూల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్


అనేక రకాల థాట్స్ ఆఫ్ స్కూల్. అందరి అభిరుచులకు తగ్గట్టుగా ఇక్కడ పుస్తకాలను విక్రయిస్తున్నారు. ప్రజలు ఈ బుక్ ఫెయిర్ ను విజిట్ చేసి, పుస్తకాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి. పుస్తకాలే కాదు.. ఇక్కడికి వస్తే ప్రముఖులు పరిచయమవుతారు. వారితో మాట్లాడినప్పుడు ఎన్నో తెలియని విషయాలు తెలిసే అవకాశం ఉంటుంది.

**- మల్లికార్జున్, బుక్ స్టాల్ నిర్వాహకులు**



## దుబాయ్‌లో ఎయిర్ కండిషన్డ్ వాక్‌వేలు

**న్యూఢిల్లీ:** ఎడారి నగరం దుబాయ్‌లో ఉక్కపోత నుంచి పాదచారులకు త్వరలోనే ఉపశమనం కలగనుంది. త్వరలోనే ఎయిర్ కండిషన్డ్ నడక మార్గాలు అందుబాటులోకి రాబోతున్నాయి. నగరవ్యాప్తంగా ఈ ఫుట్‌పాత్‌లు ఏర్పాటు కానున్నాయి. 'దుబాయ్ వాక్' పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 6,500 కిలోమీటర్ల పరిధిలో ఈ వాక్‌వేలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఏడాది పొడవునా ప్రజలు నడిచేందుకు వీలుగా ఎయిర్‌కండిషనింగ్ ఉంటుంది.



## క్యాన్సర్‌కు దివ్యౌషధం..

### త్వరలోనే అందుబాటులోకి!


**వాషింగ్టన్ :** నూటికి నూరు శాతం విజయవంతమైన క్యాన్సర్ ఔషధం డోస్టర్లిమాబ్ (బ్రాండ్ పేరు జెంపెర్లి) త్వరలోనే విస్తృతంగా అందుబాటులోకి రాబోతున్నది. దీనికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) బ్రేక్‌త్రూ థెరపీ డిజిగ్నేషన్ హోదాను ఇచ్చింది. జూన్‌లో జరిగిన క్లినికల్ పరీక్షల్లో ఈ ఔషధం చక్కని ఫలితాలను చూపింది. 'న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్'లో ఈ వివరాలను ప్రచురించారు. ఈ మందు శస్త్ర చికిత్స, రేడియేషన్ ట్రీట్‌మెంట్, కీమోథెరపీ వంటివాటి అవసరం లేకుండానే రెక్టల్ క్యాన్సర్ ట్యూమర్స్‌ను పూర్తిగా నిర్మూలించింది. సమర్థవంతమైన ఇమ్యునోథెరపీ వల్ల రెక్టల్ క్యాన్సర్ రోగుల జీవితాలు మారుతాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోవడం వంటి ప్రతికూల ఫలితాలు వస్తున్నాయి. తీవ్రమైన వ్యాధులకు చికిత్స చేసే నూతన ఔషధాలకు బ్రేక్‌త్రూ థెరపీ డిజిగ్నేషన్‌ను ఇస్తారు. దీనితో సరిపోల్చదగిన ఇతర చికిత్సా విధానాలేవీ లేనపుడు ఈ



హోదాను ఇస్తారు. ఇకపై డోస్టర్లిమాబ్ ఔషధాన్ని మరిన్ని పరీక్షలు చేస్తారు. అత్యంత వేగంగా సమీక్షిస్తారు. ఎఫ్‌డీఏ సహాయంతో ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది. ఈ దశలో ఇది విజయవంతమైతే, నాన్ బ్రేక్‌త్రూ డ్రగ్స్ కన్నా మూడేళ్ల ముందుగానే ఇది అందుబాటులోకి వస్తుంది.

## ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి దూసుకెళ్లిన డంపర్..

### పసి పిల్లలతో సహా ముగ్గురు మృతి



**ముంబై:** ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి డంపర్ లారీ దూసుకెళ్లింది. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాఘోలీలోని కేస్నంద్ ఫాటా సమీపంలో ఫుట్‌పాత్‌పై 12 మంది నిద్రించారు. సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన డ్రైవర్ వారి మీదుగా దూసుకెళ్లాడు. వీరిలో 9 మంది ఆ డంపర్ కింద నలిగిపోయారు. ఇద్దరు పసి పిల్లలతో సహా ముగ్గురు మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను 22 ఏళ్ల విశాల్ వినోద్ పవార్, ఏడాది వయస్సున్న వైభవి రితేష్ పవార్, రెండేళ్ల వయస్సున్న వైభవ్ రితేష్ పవార్‌గా గుర్తించారు. గాయపడిన ఆరుగురిని సాసూన్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని పోలీస్ అధికారి తెలిపారు. మద్యం మత్తులో డంపర్ లారీని నడిపిన 26 ఏళ్ల డ్రైవర్ గజానన్ శంకర్ టోత్రేను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## షేక్ హసీనాను అప్పగించండి

### భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు. హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.



### మూడు పెళ్లిళ్లు, రూ.1.25 కోట్లు..

## లూటీ వధువు అరెస్ట్

**జైపూర్:** ఒక మహిళ పలువురిని పెళ్లాడింది. ఆ తర్వాత వారి నుంచి విడిపోయి డబ్బులు డిమాండ్ చేసింది. ఇలా ఇప్పటి వరకు ముగ్గురిని వివాహం చేసుకున్నది. వారి నుంచి రూ.1.25 కోట్ల మేర లూటీ చేసింది. మూడో భర్త ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. 'లూటీ వధువు'గా పేర్కొన్న ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన నిక్కి అలియాస్ సీమ 2013లో ఆగ్రాకు చెందిన వ్యాపారవేత్తను తొలిసారి పెళ్లాడింది. కొంత కాలం తర్వాత ఆ వ్యక్తి కుటుంబంపై కేసు పెట్టింది. కేసు రాజీలో భాగంగా రూ.75 లక్షలు అందుకున్నది. కాగా, 2017లో గురుగ్రామ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను సీమా వివాహం చేసుకున్నది. అతడి నుంచి విడిపోయిన ఆమె సెటిల్‌మెంట్‌గా రూ.10 లక్షలు తీసుకున్నది. ఆ తర్వాత 2023లో జైపూర్‌కు చెందిన వ్యాపారవేత్తతో సీమా పెళ్లి జరిగింది. అయితే ఆ వెంటనే రూ.36 లక్షల విలువైన బంగారు నగలు, నగదుతో అతడి ఇంటి నుంచి పారిపోయింది. వరుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీమాను అరెస్ట్ చేశారు. మరోవైపు నిందితురాలు సీమాను 'లూటేరి దుల్హాన్' (దోపిడీలకు పాల్పడుతున్న వధువు)గా జైపూర్ పోలీసులు అభివర్ణించారు. విడాకులు తీసుకున్న లేదా భార్యలను కోల్పోయిన ధనవంతులైన మగవారిని మ్యాట్రిమోనియల్ సైట్‌లలో వెతికి వారిని ఆమె టార్గెట్ చేస్తుందని తెలిపారు. పలు రాష్ట్రాల్లో ముగ్గురిని పెళ్లాడిన సీమా వారి నుంచి రూ.1.25 కోట్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.

## నో డిటెన్షన్ విధానం రద్దు

### 5, 8 తరగతులు తప్పనిసరిగా పాస్ కావాల్సిందే



**న్యూఢిల్లీ :** నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విధానం రద్దు కావడంతో.. 5, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో తప్పనిసరిగా పాస్ కావాల్సిందే. లేని పక్షంలో పై తరగతులకు అనుమతించరు. ఇకపై 5, 8 తరగతుల విద్యార్థులను ఫెయిల్ చేసే అవకాశం ఉంది. 5, 8 తరగతుల విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పనిసరి చేసింది. ఫెయిలైన విద్యార్థులకు 2 నెలల వ్యవధిలో మరోసారి పరీక్ష నిర్వహించనున్నారు. ఫెయిలైన వారు 2 నెలల్లో పాస్ అయితే పై తరగతికి వెళ్లే అవకాశం ఉంటుంది. నో డిటెన్షన్ విధానం విద్యాహక్కు చట్టం ద్వారా అమల్లోకి వచ్చింది. అయితే ఈ నిబంధన కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న 3 వేల స్కూళ్లకు మాత్రమే వర్తించనుంది. ఇందులో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ కూడా ఉన్నాయి. ఇక ఇప్పటికే నో డిటెన్షన్ విధానాన్ని 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు రద్దు చేశాయి. ఈ నిబంధనను అమలు చేయడం అనేది రాష్ట్రాల వ్యక్తిగత నిర్ణయం అని కేంద్రం పేర్కొంది.

## వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని అంతం చేసుకుంటారు: అఖిలేష్ యాదవ్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో పూరావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఈ తవ్వకాల మాదిరిగానే వారి ప్రభుత్వాన్ని వారే తవ్వుకుని అంతం చేసుకుంటారని విమర్శించారు. 'వారు (బీజేపీ ప్రభుత్వం) ఇలా శోధిస్తూనే ఉంటారు. ఏదో ఒక రోజు ఈ తవ్వడం, తవ్వకాల ద్వారా తమ ప్రభుత్వాన్ని తవ్వుకోవడంతో అంతమవుతుంది' అని అన్నారు. కాగా, ఇటీవల సంభాల్‌లోని మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు చెలరేగడంతో పలువురు మరణించారు. ఆ తర్వాత ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) పరిశీలనలో 46 ఏళ్లుగా మూతపడిన శివ, హనుమాన్ ఆలయాన్ని గుర్తించారు. దీంతో ఆ గుడిని తిరిగి తెరిచారు. ఈ నేపథ్యంలో సంభాల్ జిల్లాలోని పలు చోట్ల పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు జరుగుతున్నాయి. మరోవైపు ఆ జిల్లాలోని చందౌసి ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో 150 ఏళ్ల నాటి మెట్ల బావి ఆదివారం బయటపడింది. బిలారీ రాజు తాత కాలంలో నిర్మించిన నాలుగు అంతస్తుల మెట్ల బావిని 'బిలారీ కి రాణి కి బావడి'గా రెవెన్యూ రికార్డుల్లో నమోదైనట్లు ఆ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. ఆ మెట్ల బావిని పూర్తిగా వెలికితీసేందుకు తవ్వకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

## ట్రంప్ ఏఐ పాలసీ సలహాదారుగా భారతీయ అమెరికన్



**సాన్‌ఫ్రాన్సిస్కో:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరో మూడు వారాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముమ్మరంగా సన్నాహాలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో తన పాలకవర్గంలో ఒక్కొక్కరిని నియమించుకుంటున్నారు. ఈ క్రమంలో మరో భారతీయ అమెరికన్‌కు చోటుకల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ పాలసీ అడ్వైజర్‌గా వ్యాపారవేత్త శ్రీరామ్ కృష్ణన్‌ను నియమించారు. వైట్‌హౌస్ ఆఫీస్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో ఆయన సేవలు అందిస్తారని ప్రకటించారు. కృష్ణన్ గతంలో మైక్రోసాఫ్ట్, ట్విట్టర్, యాహూ, ఫేస్‌బుక్, స్నాప్ సంస్థల్లో పనిచేశారు. ఇప్పుడు శ్వేతసౌధం ఏఐ క్రిప్టో జార్ డేవిడ్ ఓ శాక్స్‌తో కలిసి కృష్ణన్ బాధ్యతలు నిర్వహించనున్నారు. కాగా, తన నియామకంపై కృష్ణన్ స్పందిస్తూ.. దేశానికి సేవచేయడానికి తనకు గౌరవంగా భావిస్తున్నాని చెప్పారు. ఏఐలో అమెరికా నాయకత్వాన్ని కొనసాగించడం కోసం డేవిడ్ శాక్స్‌తో కలిసి పనిచేస్తానని వెల్లడించారు. ఇక కృష్ణన్ నియామకాన్ని అమెరికాలోని భారత కమ్యూనిటీ స్వాగతించింది.

## షిమ్లాలో కురిసిన మంచు..


### క్రిస్మస్ వేళ సంబరాల్లో స్థానికులు



**షిమ్లా:** హిమాచల్ ప్రదేశ్ రాజధాని షిమ్లాలో ఇవాళ మంచు కురిసింది. క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న వేళ.. స్నో ఫాల్ కురవడం స్థానికుల్లో సంతోషాలు నింపింది. ఇవాళ ఉదయం 11 గంటల సమయంలో పట్టణంలోని కొన్ని ప్రదేశాల్లో లైట్‌గా స్నో కురిసింది. ఆ తర్వాత ఆ మంచు తీవ్రమైంది. క్రిస్మస్ వేడుకల కోసం షిమ్లాకు వచ్చి యాత్రికులు ఆ స్నోఫాల్‌తో సంబరాల్లో తేలిపోయారు. స్నో కురుస్తుంటే టూరిస్టులు గుంపులు గుంపులుగా చిందేశారు. షిమ్లా నుంచి తిరుగు ప్రయాణం కావాలనుకున్న వారు కూడా ఇప్పుడు అక్కడే ఉండిపోయేందుకు డిసైడయ్యారు. షిమ్లాకు సమీపంలో ఉన్న కుఫ్రీ, ఫాగు ప్రదేశాల్లో కూడా ఇవాళ స్నో కురిసింది. వాతావరణ శాఖ ప్రకారం.. షిమ్లాలో మంచు ఏకధాటిగా కురిసే అవకాశాలు ఉన్నాయి. కిన్నౌర్, లాహౌల్, స్పిటి జిల్లాల్లో స్వల్ప స్థాయి నుంచి మధ్య స్థాయిలో మంచు కురిసే అవకాశాలు ఉన్నాయి. అనేక ప్రాంతాల్లోనూ కోల్డ్ వేవ్ ఉండే ఛాన్సు ఉంటుంది.

## రష్యా ఆశ్రయంపై అయిష్టత..

### విడాకులు కోరిన సిరియా మాజీ అధ్యక్షుడి భార్య



సిరియాలో తిరుగుబాటుదళాల ఆక్రమణతో దేశాన్ని వీడిన మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు మరో షాక్ తగిలింది. అసద్ నుంచి ఆయన భార్య అస్మా విడాకులు కోరినట్లు తెలిసింది. తిరుగుబాటుదారులు ఆక్రమించడంతో అసద్ కుటుంబ సభ్యులతో కలిసి సిరియాను విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన రష్యాలో (Russia) ఆశ్రయం పొందుతున్నారు. అయితే, రష్యాలో ఆశ్రయం పొందడం అసద్ భార్య అస్మాకు ఇష్టం లేదట. తన స్వస్థలం లండన్ వెళ్లిపోవాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో అసద్ నుంచి విడాకులు కోరుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. విడాకుల కోసం రష్యా కోర్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. రష్యాను దాటి లండన్ వెళ్లిపోయేందుకు కోర్టును ప్రత్యేక అనుమతి కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె అభ్యర్థనను రష్యా అధికారులు పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అస్మా ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో సిరియన్ తల్లిదండ్రులకు 1975లో జన్మించారు. అక్కడే పుట్టి పెరిగారు. 2000 సంవత్సరంలో సిరియాకు వచ్చారు. అదే ఏడాది డిసెంబర్‌లో అసద్‌తో అస్మా వివాహం జరిగింది. అప్పటి నుంచి ఆమె ఆ దేశ మొదటి మహిళగా కొనసాగుతున్నారు. అసద్ - అస్మా జంటకు ముగ్గురు సంతానం.

***14 ఏండ్ల పాటు నిరంకుశ పాలన***

సిరియా గత ఐదు దశాబ్దాలుగా బషర్ కుటుంబం చేతుల్లోనే ఉంది. 1971 నుంచి చనిపోయేంత వరకూ అసద్ తండ్రి హాఫీజ్ అల్ అసద్ సిరియాను పాలించారు. ఆ తర్వాత ఆయన మరణానంతరం అసద్ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు. అసద్ వృత్తి రీత్యా డాక్టర్. ఆయనకు రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేదు. ఆయన పెద్ద సోదరుడు బషీర్ రాజకీయ వారసుడిగా కొనసాగుతారని అనుకున్నారు. అయితే 1994లో ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసద్ స్వదేశానికి వచ్చారు. 2000లో ఆయన తండ్రి హాఫెజ్ అల్ అసద్ మరణించడంతో అసద్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. వాస్తవానికి అధ్యక్షుడిగా ఎంపికవ్వడానికి 40 ఏళ్ల వయసుండాలి. అయితే అసద్‌కు అప్పటికీ 34 ఏండ్లే కావడంతో చట్టాన్ని సడలించారు. అసద్‌కు 2011 మార్చి నుంచి దేశంలో వ్యతిరేకత ప్రారంభమైంది. దీంతో అసమ్మతి గళాలను అణచివేయడానికి ఆయన తండ్రి బాటలో క్రూరమైన విధానాలను అనుసరించారు. ఇది అంతర్యుద్ధానికి దారితీసింది. సిరియా ప్రభుత్వంలో పౌరులపై జరుగుతున్న హింస, చట్టవిరుద్ధ హత్యలు, ప్రభుత్వం నిర్వహిస్తున్న నిర్బంధ కేంద్రాలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. యుద్ధం కారణంగా ఐదు లక్షల మంది మరణించగా, 23 మిలియన్ల జనాభాలో సగం మంది నిరాశ్రయులయ్యారు. 2015లో తిరుగుబాటుదారుల దూకుడుతో అసద్ అధికారం కోల్పోయే పరిస్థితికి వచ్చారు. అయితే ఇరాన్‌తో పాటు లెబనాన్‌కు చెందిన హెజ్బొల్లా, రష్యా వాయుసేన రంగంలోకి దిగి తిరుగుబాటుదారులపై దాడులు చేయడంతో వారు వెనక్కి తగ్గారు. తర్వాత ఐసిస్ ప్రాబల్యం పెరిగింది. దీనిపై అమెరికా స్పందించి వాటిని తుడిచిపెట్టేసింది. తర్వాత వేర్పాటువాదులు తిరిగి పుంజుకుని దేశాన్ని ఆక్రమించుకోవడంతో 60 శాతం సిరియా భూభాగాన్ని మాత్రమే అసద్ పాలించారు. సొంత ప్రజలపైనే రసాయన దాడులు, సిలిండర్ దాడులు చేసిన అపకీర్తిని అసద్ మూటకట్టుకున్నారు. ఆయన ఆర్థిక విధానాలు దేశానికి నష్టం కలిగించాయి. ద్రవ్యోల్బణం పెరిగింది. ప్రజాస్వామ్యం కోసం 2011లోనే ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిని బషర్ ఉక్కుపాదంతో అణచివేశారు. ఇటీవలే ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు సిరియాకు సహాయం అందించిన రష్యా.. ఉక్రెయిన్ యుద్ధంతో తలమునకలై ఉండటం, ఇరాన్, హెజ్బొల్లాలు కూడా ఇజ్రాయెల్‌తో తలపడుతూ ఉండటం వల్ల సిరియాను పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో ఇదే అదనుగా ఇటీవల తిరుగుబాటుదారులు మళ్లీ విజృంభించడం ప్రారంభించారు. అబు మహ్మద్ అల్ జులానీ నేతృత్వంలోని హయాత్ తహరీర్ అల్ షమ్ (హెచ్‌టీఎస్) ఇటీవల తిరిగి తిరుగుబాటు ప్రారంభించి అసద్ పాలనకు ముగింపు పలికింది. దేశం తిరుగుబాటుదారుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ నెల 8వ తేదీన రాజధాని డమాస్కస్‌ను రెబల్స్ ఆక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయారు. 'ఈ చీకటి కాలానికి ముగింపు పలుకుతున్నాం.. సిరియాలో కొత్త శకం ప్రారంభమైంది. విదేశాల్లో ఉన్న సిరియన్లు స్వేచ్ఛగా రావచ్చు' అని తిరుగుబాటుదారులు ప్రకటించారు.

# ఐదురోజుల నష్టాలకు బ్రేక్.. లాభాల బాటపట్టిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. దాదాపు ఐదు రోజుల అనంతరం మార్కెట్లు లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు అమెరికా ద్రవ్యోల్బణం తగ్గాయన్న నివేదికలు దేశీయ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే 78,488.64 పాయింట్ల వద్ద లాభాల్లో సెన్సెక్స్ మొదలైంది. ఇంట్రాడేలో 78,189.19 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 78,918.12 పాయింట్లకు చేరింది. చివరకు 498.58 పాయింట్లు పెరిగి.. 78,540.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 165.95 పాయింట్లు పెరిగి.. 23,753.45 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,565 షేర్లు పురోగమించగా.. 2,348 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, హిందాల్కో ఇండస్ట్రీస్, ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్ ఉన్నాయి. ఇక హీరో మోటోకార్ప్స్, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. సెక్టార్లలో బ్యాంక్, ఎఫ్‌ఎంసీజీ, మెటల్, ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, రియల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. మీడియా ఇండెక్స్ 0.4 శాతం పతనమైంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పతనమైంది.




## మరో రెండేండ్ల వరకూ వీసా లేకున్నా
# మలేషియాకు వెళ్లొచ్చు

భారతీయులకు మలేషియా ప్రభుత్వం మరో రెండేండ్ల పాటు వీసా మినహాయింపు కల్పించింది. 2026 డిసెంబర్ 31 వరకూ వీసా లేకుండా మలేషియాలో 30 రోజులు ప్రయాణించవచ్చు. 2025 ఏషియన్ చాంపియన్ షిప్ చైర్మన్ షిప్ మలేషియాకు రానున్నది. ఈ నేపథ్యంలో మలేషియాలో పర్యటనకు ఏర్పాట్లు చేసుకోవచ్చునని మలేషియా హోంశాఖ సెక్రటరీ జనరల్ దాటుక్ అవాంగ్ అల్లిక్ జెమాన్ తెలిపారు. పర్యాటక రంగం విస్తరణ, ఆర్థిక వృద్ధి ఉద్దీపనకు తొలుత 2023 లో మలేషియా వీసా మినహాయింపు ప్రక్రియ ప్రారంభించింది. చైనా పౌరులకు కూడా వీసా మినహాయింపునిచ్చింది మలేషియా. తద్వారా తమ దేశంలోని కీలక కేంద్రాలకు మరింత పర్యాటకులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రస్తుతం కోల్ కతా - కౌలాలంపూర్ మధ్య రెండు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. 2023 డిసెంబర్ ఒకటో వీసా మినహాయింపు ప్రక్రియ ప్రారంభమైంది. 30 రోజులకు రిటర్న్ టికెట్, అక్కడ బస చేయడానికి అవసరమైన నిధులు (బ్యాంకు స్టేట్ మెంట్ లేదా క్రెడిట్ కార్డులు) చూపాల్సి ఉంటుంది. మలేషియా పర్యాటక రంగానికి భారత ప్రయానికులు చాలా కీలకం.

కరోనాకు ముందు 2019లో 7.35 లక్షల మంది భారతీయులు మలేషియాలో పర్యటించారు. వీసా మినహాయింపు తర్వాత క్రమంగా భారతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నది. ఈ ఏడాది మలేసియాలో పర్యటించిన భారతీయుల సంఖ్య పది లక్షల మందిని దాటింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకూ 10,09,114 మంది భారతీయ పర్యాటకులు మలేషియాలో పర్యటించారు. 2023లో 5,83,703 మంది పర్యటించారు. 2019తో పోలిస్తే 47 శాతం, గతేడాదితో పోలిస్తే 71.7 శాతం మంది భారతీయ పర్యాటకులు పెరిగారు.

# ఆగండి.. తొందరొద్దు

## ఆరోగ్య బీమా క్లెయిముల్లో తెలివిగా వ్యవహరించండిలా



ప్రస్తుతం ఆరోగ్య బీమాపై అందరిలోనూ అవగాహన పెరిగింది. ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న మనకు బీమా.. కొండంత అండగానే చెప్పాలి. అయితే ఈ బీమా క్లెయిముల్లో మాత్రం చాలామంది తొందరపాటుతో వ్యవహరిస్తున్నారు. దీంతో బీమా ప్రయోజనాలను పాలసీదారులు పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా ఈ శీతాకాలంలో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు సహజం. అందుకే కంగారుపడి ప్రతీ చిన్న అవసరానికీ బీమానే ప్రత్యామ్నాయంగా చూడవద్దు. క్లెయిములకు వెళ్లవద్దు. అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి. సమస్య ముదిరితే వైద్యుల సలహా మేరకే పెద్ద ఖర్చులకు మాత్రమే బీమాను వినియోగిస్తే మంచిది. అసలు ఆరోగ్య బీమాలో క్లెయిములు లేకపోతే వచ్చే లాభాలెంటో తెలుసా?

**నో-క్లెయిం బోనస్**

ఆరోగ్య బీమా తీసుకున్నాక తర్వాతి రెన్యువల్ వరకు ఆ బీమాను ఉపయోగించకపోతే.. అందుకుగాను బీమా సంస్థలు పాలసీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలే ఈ నోక్లెయిం బోనస్‌లు. వీటిలో క్యుములేటివ్ బోనస్, ప్రీమియంపై డిస్కౌంట్లుంటాయి.

**క్రమేణా పైపైకి**

తొలి సంవత్సరం ఎలాంటి క్లెయిములు లేకపోతే మలి సంవత్సరం పాలసీ తీసుకునేటప్పుడు అంతే మొత్తానికి బీమా కవరేజీ 10 శాతం మేర పెరుగుతుంది. ఉదాహరణకు రూ.20 వేలు చెల్లించి రూ.20 లక్షల పాలసీని తీసుకున్నారు. తొలి ఏడాది కాలంలో ఏ క్లెయిం చేయలేదు. దీంతో రెండో ఏడాదీ అదే రూ.20 వేలకు రూ.22 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక్కడ నోక్లెయిం బోనస్ రూ.2 లక్షలు (10 శాతం) అన్నమాట. ఇలా తర్వాతి సంవత్సరాల్లోనూ రూ.2 లక్షల చొప్పున బీమా కవరేజీ పెరుగుతూపోతుంది. వీటినే క్యుములేటివ్ బోనస్‌లు అంటారు.

**రాయితీలు**

ప్రతి సంవత్సరం క్లెయిములు లేకపోతే ఆ పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థలు.. బీమా ప్రీమియంలపై రాయితీలనూ అందిస్తాయి. రెన్యువల్ సమయంలో ఈ తగ్గింపులను అందుకోవచ్చు. ఉదాహరణకు రూ.20 లక్షల ఆరోగ్య బీమాను రూ.20 వేలు పెట్టి తీసుకున్నారు. తొలి ఏడాది ఎలాంటి క్లెయిం చేయలేదు. దీంతో మీ ప్రీమియంలో 10 శాతం తగ్గింపు లభిస్తుంది. అంటే తర్వాతి సంవత్సరం రూ.18 వేలు చెల్లిస్తే చాలు. రూ.20 లక్షల కవరేజీ వస్తుంది. ఇలా తర్వాతి సంవత్సరాలకూ నిబంధనలకు లోబడి 10 శాతం తగ్గింపులు వర్తిస్తాయి. చిన్నచిన్న వాటికే క్లెయిములు చేస్తే ఆరోగ్య బీమా ద్వారా పొందే ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు, ఇతరత్రా సీజనల్ వ్యాధులకు ఆరోగ్య బీమాలను ఉపయోగించుకోవడం మానేయండి. పెద్ద సమస్యలు ఎదురైతేనే బీమాను వాడుకోండి. అలాగే ఆరోగ్యంగా ఉన్నప్పుడే బీమాలను తీసుకోండి.

# ఒక్కటైన నిస్సాన్, హోండా.. ప్రకటన చేసిన రెండు కంపెనీలు




**టోక్యో:** జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ కంపెనీలు ఇప్పుడు ఒక్కటయ్యాయి. నిస్సాన్, హోండా కంపెనీలు జతకలిశాయి. ఈ విషయాన్ని ఆ కంపెనీలు ఇవాళ సంయుక్త ప్రకటన ద్వారా వెల్లడించాయి. ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా చేశాయి. నిస్సాన్ అలియన్స్ సభ్యుడు మిత్‌సుబిషి మోటార్స్ కూడా ఈ కలియికకు అంగీకరించింది. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటోమేకింగ్ కంపెనీగా ఏర్పడబోతున్నట్లు ఆ రెండు కంపెనీలు సంయుక్తంగా ప్రకటించాయి. హోండా ప్రెసిడెంట్ తోషిహిరో మైబ్ మాట్లాడుతూ.. జాయింట్ హోల్డింగ్ కంపెనీ కింద హోండా, నిస్సాన్ తమ ఆపరేషన్స్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. తొలుత హోండా కంపెనీ ఈ కొత్త మేనేజ్మెంట్‌ను లీడ్ చేయనున్నది. రెండు కంపెనీలకు చెందిన సూత్రాలు, బ్రాండ్ ఇమేజ్‌లను కాపాడుకోనున్నారు. జూన్ వరకు మరోసారి అగ్రిమెంట్‌పై ప్రకటన చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 2026 నాటికి డీల్ పూర్తి అవుతుందన్నారు. జపాన్‌కు చెందిన టోయోటా కంపెనీతో పాటు జర్మనీకి చెందిన ఫోక్స్‌వాగన్ కంపెనీకి .. ఇక త్వరలో కొత్త కంపెనీ పోటీ ఇవ్వనున్నది. జపాన్ కంపెనీల్లో టోయోటా లీడింగ్‌లో ఉన్నది. మాజ్డా మోటర్ కంపెనీతో టెక్నాలజీ షేర్ చేసుకుంటోంది టొయోటా. 2023లో హోండా 40 లక్షలు, నిస్సాన్ 34 లక్షల వాహనాలను ఉత్పత్తి చేసింది. మిత్‌సుబిషి మోటార్స్ కేవలం పది లక్షలు మాత్రమే ఉత్పత్తి చేసింది. హోండాతో కలిసిపోతున్నట్లు వార్తలు రాగానే.. ఒక్కసారిగా నిస్సాన్ షేర్లు దూసుకెళ్లాయి.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# అమెరికా కెప్టెన్ అనికకు సన్మానం



**హైదరాబాద్, ఆట ప్రతినిధి:** ప్రతిష్ఠాత్మక ఐసీసీ అండర్19 ప్రపంచకప్‌లో పాల్గొనే అమెరికా మహిళల జట్టు కెప్టెన్ కొలన్ అనికారెడ్డి, లెగ్‌స్పిన్నర్ ఇమ్మడి శాన్విని సెంటర్ ఫర్ క్రికెట్ (సీఎఫ్‌సీ) ఎక్సలెన్స్ అకాడమీ ఘనంగా సన్మానించింది. ఆదివారం అకాడమీ నిర్వహకులు భరణి, చీఫ్‌కోచ్ జగదీశ్‌రెడ్డి కలిసి అభినందించారు. అమెరికా అండర్19 జట్టులో కీలక ప్లేయర్లు ఉన్న వీరు తెలుగు మూలాలు కల్గిన వారు. గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో ఐసీసీ లెవల్3 కోచ్ జగదీశ్‌రెడ్డి దగ్గర వీరు శిక్షణ తీసుకుంటున్నారు. వీరికి సీఎఫ్‌సీ నిర్వాహకులు భరణి క్రికెట్ కిట్లను అందజేశారు. భవిష్యత్‌లోమరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ..

## భారత్-పాక్ హైవోల్టేజ్ మ్యాచ్ ఎప్పుడంటే..?




ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్నది. ఈ మెగా ఈవెంట్‌కు పాక్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ఈ ఐసీసీ ఈవెంట్‌కు భారత్ జట్టును పంపేది లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. టీమిండియాను పాక్‌కు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని బీసీసీఐ పట్టుబట్టింది. మొదట ఇందుకు నిరాకరించిన పాక్ బోర్డు.. ఆ తర్వాత దిగివచ్చింది. భవిష్యత్‌లో భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్‌ని సైతం హైబ్రిడ్ మోడల్‌లోనే ఆడుతామని షరతు విధించింది. దీనికి ఐసీసీతో పాటు బీసీసీఐ అంగీకరించడంతో ట్రోఫీపై నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి. పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న టోర్నీలో.. భారత్ తన మ్యాచులన్నీ యూఏఈలో ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీకి యూఏఈని 'తటస్థ వేదిక పీసీబీ అధికార ప్రతినిధి అమీర్ మీర్ పేర్కొన్నారు.

**పాక్‌తో టీమిండియా సమరం ఎప్పుడు..?**

చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఐసీసీ ఇంకా ప్రకటించలేదు. త్వరలోనే ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఓ నివేదిక ప్రకారం.. ఫిబ్రవరి 19న కరాచీలో న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ తలపడుతుంది. అలాగే, 27న రావల్పిండిలో బంగ్లాదేశ్‌తో తలపడుతున్నది. ఛాంపియన్స్ ట్రోఫీలో కీలకమైన భారత్‌పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23న ఆదివారం జరుగనున్నది. అయితే, చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ని ఐసీసీ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను పాక్ బోర్డు సిద్ధం చేసి ఐసీసీకి పంపింది. హైబ్రిడ్ మోడల్ నేపథ్యంలో షెడ్యూల్‌ను సవరించి.. త్వరలోనే ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

చాంపియన్స్ ట్రోఫీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఏలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో పాటు న్యూజిలాండ్ ఉన్నది. భారత్ గ్రూప్ దశలో పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో మ్యాచులన్నీ యూఏఈ వేదికగా జరుగుతాయి. 20న బంగ్లాదేశ్‌తో, న్యూజిలాండ్‌తో మార్చి 2న తలపడనున్నట్లు సమాచారం. ఇక గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఉన్నాయి. టీమిండియా మ్యాచులు మినహా గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికగా జరుగుతాయి. సమాచారం మేరకు.. రెండు సెమీఫైనల్స్ మార్చి 4వ, 5వ తేదీల్లో జరుగనున్నాయి. మార్చి 9న ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కు రిజర్వ్‌డే ఉంటుంది. టీమిండియా సెమీ ఫైనల్‌కు చేరితే దుబాయిలోనే ఆడుతుంది. లేకపోతే పాక్‌లోని లాహోర్‌లో మ్యాచ్ జరుగుతుంది. అలాగే, టీమిండియా ఫైనల్‌కు చేరినా దుబయి వేదికగానే జరుగుతుంది. హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచులు జరుగుతాయని ఐసీసీ గురువారం ప్రకటించింది. ఐసీసీ టోర్నమెంట్‌ల సమయంలో ఒక దేశం.. మరో దేశంలో పర్యటించదు. రెండు తటస్థ వేదికల్లోనే తలపడుతాయి. 202427 వరకు వరకు ఇదే నిబంధన అమలులో ఉంటుందని ఐసీసీ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## మరోసారి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ..
# విషమంగా ఆరోగ్యం



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ చిన్ననాటి స్నేహితుడు, భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ మరోసారి ఆసుపత్రి పాలయ్యారు. గత శనివారం కాంబ్లీ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు తెలిసింది. మీడియా కథనాల ప్రకారం చికిత్సకు కాంబ్లీ సహకరిస్తున్నప్పటికీ.. పరిస్థితి మాత్రం విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఆయన ఆసుపత్రి బెడ్‌పై ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు, అభిమానులు కాంబ్లీ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారు. కాంబ్లీ గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే నడవలేని స్థితిలో వీల్‌చైర్‌లో కనిపించారు. దీంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. అయితే, తాను బాగానే ఉన్నానంటూ కాంబ్లీ తెలిపారు. ఇప్పుడు మరోసారి ఆసుపత్రిపాలవడంతో క్రికెట్ అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

# అంగరంగ వైభవంగా పీవీ సింధు వివాహం..

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 24న (రేపు) హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ... 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.





# క్రికెట్‌కి సచిన్.. ఇండియన్ సినిమాకు శంకర్

'శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' క్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

# ఈసారి ఆ తప్పు జరగదు



ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 – శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 – శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

# అది నిజంగా నా విజయమే

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.



## మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



జర్నలిస్ట్‌పై దాడి కేసులో మంచు మోహన్ బాబుకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇటీవలే జల్‌పల్లిలో మోహన్‌బాబు ఇంటి వద్ద చోటు చేసుకున్న వివాదం గొడవలకు దారితీసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అక్కడికి వెళ్లిన జర్నలిస్ట్‌పై మంచు మోహన్ బాబు దాడి చేశారు. ఈ దాడిలో టీవీ9 జర్నలిస్ట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై హైకోర్టు నేడు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా మోహన్ బాబు ప్రస్తుతం ఇండియాలోనే ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ఇటీవలే తన మనవరాలిని కలిసేందుకు దుబాయ్‌కి వెళ్లారని.. అనంతరం తిరిగొచ్చి తిరుపతిలోని విద్యా సంస్థల బాధ్యతలను చూసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మోహన్ బాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్

# రూ.50 లక్షల ఆర్థిక సాయం

**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి**

**బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కు అందించిన నిర్మాత నవీన్**




**హైదరాబాద్, మహా :** పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. నిర్మాత నవీన్ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందజేశారు. సోమవారం ఆయన బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కును అందజేశారు. పుష్ప2 సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించింది. ఈ నెల 4న సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రేవతి కుటుంబానికి అండగా ఉంటామని నటుడు అల్లు అర్జున్ ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో మైత్రీ మూవీస్ సంస్థ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలను అందించింది.

## గ్రామస్థాయి అధికారుల నియామకానికి

# తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**వీఆర్ఓల స్థానంలో కొత్త నియామకాలు.. ఉత్తర్వులు జారీ**

**ఖమ్మం, మహా:** తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ పరిపాలన బలోపేతం లక్ష్యంగా పెద్ద ఎత్తున సంస్కరణలు చేపడుతోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామస్థాయి అధికారి (గ్రామస్థాయి అధికారిని) నియమించేందుకు ముందడుగు వేస్తోంది. గ్రామీణ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**వీఆర్ఓల స్థానంలో కొత్త నియామకాలు**

గతంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్ఓ) పదవులను రద్దు చేయడంతో గ్రామస్థాయిలో రెవెన్యూ పరిపాలనలో ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీలను నింపే ప్రయత్నంగా గ్రామస్థాయి అధికారుల నియామకం చేపట్టబడుతోంది. గతంలో వీఆర్ఓలుగా పనిచేసిన వ్యక్తులు, ప్రస్తుతం ఇతర శాఖలకు బదిలీ అయిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏలు) వంటి అనుభవజ్ఞుల అర్హతలను పరిగణనలోకి తీసుకుని కొత్త నియామకాలు చేయాలని నిర్ణయించారు.

**అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ**

ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లకు నిర్దేశాలు జారీ చేసింది. గ్రామస్థాయి అధికారుల నియామకానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల వివరాలను సేకరించేందుకు గూగుల్ ఫారమ్ విడుదల చేసింది. ఆసక్తి కలిగినవారు తమ పూర్తి వివరాలను గూగుల్ ఫారమ్ ద్వారా సమర్పించాలని కోరింది. ఈ ప్రక్రియను డిసెంబరు 28 లోగా పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించింది.

**రెవెన్యూ పరిపాలన బలోపేతానికి సంకల్పం**


ఈ నిర్ణయం ద్వారా రెవెన్యూ వ్యవస్థలో ప్రజలకు మరింత అందుబాటు, పారదర్శకత, సేవల మెరుగుదల కుదురుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. గ్రామస్థాయి అధికారుల నియామకం వల్ల ప్రజల నుండి పిర్యాదులు, సమస్యల పరిష్కారానికి సమయం తగ్గుతుందని అంచనా. రెవెన్యూ వ్యవహారాలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం ద్వారా ప్రజలకు నగరాలు లేదా మండల కేంద్రాలకు వెళ్లే అవసరం తగ్గుతుంది.

**గత పరిణామాల నేపథ్యం**

వీఆర్ఓ వ్యవస్థ రద్దు తర్వాత రెవెన్యూ పరిపాలనలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. వీఆర్ఏలుగా పనిచేసినవారిని ఉపయోగించుకోవడం ద్వారా నూతన గ్రామ స్థాయి అధికారులుగా నియమించడం వ్యయసవ్యంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**ప్రతిస్పందనల సేకరణ**

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజల నుండి, అధికారులు, సంబంధిత వర్గాల నుండి సానుకూల స్పందన రావచ్చని అంచనా. గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఇది తక్షణ పరిష్కార మార్గం కావచ్చు.



GOVERNMENT OF TELANGANA

CCLAs Ref.No. Ser.V(1)/ 2660580/24 Dated: 23.12.2024

Office of the Chief Commissioner,
Land Administration : Telangana,
Hyderabad.

**CIRCULAR INSTRUCTIONS**

Sub:-Revenue Administration – Strengthening of Revenue Administration – Creation of Village Level Officer at each Revenue Village - Utilization of qualified VROs/VRAs at village level – Options called for from the interested VROs/VRAs - Reg.

--:o0o:--

The attention of all the District Collectors in the State is informed that the Government of Telangana is contemplating to place one Village Level Officer for every Revenue Village. In this regard, to understand the availability of those who have worked as V.R.Os. before abolition as well as V.R.As., whose services have been regularized and allotted to other Departments with appropriate qualification, data is being collected from those, who will be interested in filling up position of proposed Village Level Officer.

Hence, it is requested that interested individuals may be asked fill up the Google form with complete data, to take a policy decision in this regard.

The exercise should be completed latest by 28.12.2024.

Sd/- Navin Mittal,
Chief Commissioner.

To
The Dist.Collectors in the State.

//Attested//
Addl.Asst.Commissioner



# ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి

**ఆదిలాబాద్ మహా :** విద్యార్థులు ఆంగ్లం పై పట్టు సాధించేందుకు 42 ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు ఇంగ్లీష్ పై శిక్షణ ఇవ్వాలని, అందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా డీఈఓ ప్రణీత ను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రైమరీ, యుపిఎస్ హెడ్మాస్టర్ లు, రిసోర్స్ పర్సన్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల టీచర్లకు ఆయా సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రైమరీ విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవడం, వ్రాయడంతో పాటు ఇంగ్లీష్ ధారాళంగా మాట్లాడే విధంగా టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఇందుకోసం స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణ అవసరమన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం సంక్రాంతి పండుగ తర్వాత నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు శ్రీకాంత్, సుజిత్ ఖాన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన కలెక్టర్

**నిర్మల్ మహా :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ప్రారంభించారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన వంటకాలు స్టాల్లను సందర్శించారు. వంటకాలు అందరిని నోరూరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంతులిత ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇందులో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అపార్ ఐడీలను క్రియేట్ చేయాలి

**కన్నాయిగూడెం, మహా:** కన్నాయిగూడెం మండలంలోని ఆశ్రమ పాఠశాలలో సోమవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) నెంబర్ క్రియేట్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు అపార్ ఐడీ కేటాయించాలన్నారు. విద్యార్థుల విద్య పురోగతిని ట్రాక్ చేసేందుకు, అభ్యసనలో వారిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక గుర్తింపు సృష్టించి, ఎన్ఐపీలో పొందుపరిచే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులు తమ అకాడమిక్ రికార్డులను ఎక్కడి నుంచైనా ఎప్పుడైనా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అపార్ ఐడీ పై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు



సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ ఐడీలో విద్యార్థి పేరు పుట్టిన తేదీ, ఆధార్ కార్డు వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు. ఈ ఐడీ రూపొందించిన తర్వాత తల్లిదండ్రులు సంరక్షణ ఫోన్ కు సందేశం వస్తుందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు, మహా :** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి పలు ప్రజా వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఆయన స్వీకరించారు. మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన ఆర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 104 దరఖాస్తులు



**ఆదిలాబాద్ మహా:** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కార మార్గం చూపాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన అర్జీదారుల నుండి జిల్లాస్థాయి అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందజేసి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు, పెన్షన్, ఉద్యోగం, తదితర సమస్యలకు సంబంధించి దాదాపు 104 దరఖాస్తులను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఎంతో ఓర్పుతో అర్జీదారుల బాధలను ఆలకించారు. అందులో కొన్నింటికీ అక్కడి కక్కడే పరిష్కారం చూపారు.

# ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి



- సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి యేసుక్రీస్తు
- అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి అంబేద్కర్
- అందరిలో ప్రవహించేది ఎరుపు రక్తమే
- రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క

**ములుగు, మహా:** ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి యేసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్క రించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించింది. ఈ ఉత్సవాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం యేసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు. దేశానికి ప్రధానమంత్రిగా కొనసాగిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు సైతం యేసుక్రీస్తును కొనియాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడడంలో అనేక చర్యలు తీసుకున్నారని, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనే ప్రతి ఒక్కరూ నచ్చిన జీవితాన్ని అనుభవిస్తున్నారని తెలిపారు. హిందువులు భగవద్గీత, క్రిష్టియన్ లు బైబిల్, ముస్లింలు ఖురాన్ లో పేర్కొన్న అంశాలను పాటిస్తారని, వారి వారి మతాలను గౌరవిస్తూ ముందుకు పోతున్న ప్రతి వ్యక్తి అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజాప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతూ సంక్షేమ ఫలాలను చేపడుతూ అన్ని మతాల పండుగలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందోని, రానున్న సంవత్సరంలో జరగనున్న క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ఎవరి విశ్వాసం వారికి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమ విశ్వాసాలను కాపాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ముందుకు సాగాలని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తున్న వారు తమ పిల్లలను చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలో పురాతన శిలువలను వెలుగులోకి తేవడానికి కృషి చేస్తానని, పాస్టర్లకు గౌరవ వేతనం అందించే విధంగా చొరవ చూపడంతోపాటు చర్చి నిర్మాణాలకు సహకరిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ విజయభాస్కర్, పాస్టర్లు సుదర్శన్ రావు, రవి ఐజయ్య, బి. పాల్, అశోక్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## వచ్చే ఏడాది చివరి నాటికి

# టిమ్స్ ఆసుపత్రులను ప్రారంభిస్తాం


**మూసీ ప్రక్షాళన చేసి, ప్రజల కష్టాలు తీర్చుతాం.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**ఎల్బీనగర్, డిసెంబర్ 23, మహా:** పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టిమ్స్ దవాఖానాలను ప్రారంభించి, ప్రభుత్వ వైద్యసేవలను పేద ప్రజలకి చేరువచేసే దిశగా కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కొత్తపేటలోని పండ్ల మార్కెట్ స్థలంలో నిర్మిస్తున్న 'టిమ్స్' (తెలంగాణ ఇన్స్యూట్యూట్ ఆఫ్ మెడికల్) ప్రభుత్వ దవాఖాన నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం దవాఖాన భవన నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ సంస్థకు కేటాయించిందని, పనులో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఏండ్లు గడుసున్నా పనులు పూర్తికావడంలేదని ప్రజాప్రతినిధులు, స్థానికులు ఫిర్యాదు చేస్తుండడంతో మంత్రి స్పందించి, దవాఖాన పనులని పరిశీలించారు. ఈ మేరకు ఎల్ అండ్ టీ సంస్థ ఇంజినీరు, కొత్తపేట టిమ్స్ దవాఖాన ఇన్చార్జి వెంకటిరెడ్డి నిర్మాణ పనులపై మంత్రి సమక్షంలో పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం నిర్మాణ పనులపై ఇంజినీరు, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాటాడుతూ... పేదలకు ఉచిత వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీ, 108 పథకాలను ప్రారంభించినట్టు గుర్తుచేశారు. నాటి సీఎం వైఎస్ఆర్ ప్రవేశపెటిన ఆరోగ్యశ్రీ, 108 పథకాలను ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాలో అమలు చేసున్నారని తెలిపారు. పేదలకు నాణ్యమైన ప్రభుత్వవైద్య సేవలు అందించడానికి హైదరాబాద్ నలుమూలల టిమ్స్ దవాఖానలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## రాజుల తండాలో

# ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని రాజుల తండా గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు. గ్రామస్తులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన శోభ యాత్రను ప్రారంభించారు.గ్రామంలోని మహిళలు కలశాలతో శోభయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మహారాజ్ ల ఆశీర్వాదం తీసుకొని హనుమాన్ విగ్రహాలను దర్శించుకున్నారు. గజేందర్ గ్రామస్తులతో కలిసి నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడొద్దు

**ఆదిలాబాద్ మహా :** కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడొద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. బోథ్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యంగా విద్యారంగంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలు, సమగ్ర శిక్ష అభియాన్ పథకం లో పనిచేస్తున్న ఉద్యోగులు, కేజీ బీవీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని తెలిపారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థులు చదువు మధ్యలో ఉన్నదని, ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉందని ఈ సమయంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో విద్యావ్యవస్థ నీరుగారి పోయిందని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు లేకుండానే ఇప్పుడు సమ్మె చేస్తున్న వారిపై భారం మోపి విద్యావ్యవస్థను నిర్వీర్యపరిచారని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 11 వేల మంది రెగ్యులర్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశామని, ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటికీ, కాంట్రాక్టు ఉద్యోగుల ఉద్యోగ భద్రతకుకట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో ఉద్యోగులపై ఎస్మా ప్రయోగిస్తామని, సమ్మెలో పాల్గొంటే విధుల నుంచి తీసివేస్తామని భయపెట్టిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు కాంట్రాక్టు ఉద్యోగుల శిబిరాలకు వద్ద వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. వారి మాయలో పడి వెనుకబడిన జిల్లాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమ్మెలు విరమించాలన్నారు.

